


## ప్రభుత్వవిప్,వేములవాడ ఎమ్మెల్యేకు మంత్రి యోగం?


# ప్రజాజ్యోతి

## కరీంనగర్

### రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

బుధవారం 26 ఆగస్టు 2026 www. praja jyothi news.com పేజీలు:18




# జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేద్దాం

## - మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

మంథని, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):

ఎద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ పిఎసి సమావేశం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ పిఎసి సమావేశం నిర్వహించారు.

మిగతా 2 లో



# ఉద్యోగుల మహా ధర్నాకు పిలుపు

రాజున్న సిరిసిల్ల ప్రతినిధి ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)

రాష్ట్ర ఉద్యోగుల జాక్ పిలుపు మేరకు ఆగస్టు 27 నాడు చేపట్టబోయే మహా ధర్నాకు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ఉద్యోగులందరూ కలెక్టర్ ఆఫీస్ ముందు చేపట్టబోయే ధర్నాకు కదిలి రావాలని పిలుపునిస్తూ, కలెక్టర్ గరిమ అగర్వాల్ కి వినతిపత్రం ఇచ్చి అనుమతి తీసుకోవడం జరిగిందని అదే విధంగా స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవన్ లో జరిగిన సమావేశానికి జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, ఉపాధ్యాయులు, (టీ జీ వో మరియు టీ ఎన్ జీ వో )నాయకులు పాల్గొన్నారు.

మిగతా 2 లో

## మంత్రివర్యులు ఉత్తమ్,కుమార్ రెడ్డి వివిధ సాగునీటి పనుల నిధుల మంజూరుకోసం కలిసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- పలు సమస్యలపై మంత్రి కి వినతి పత్రం సమర్పించిన విప్
- సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి



వేములవాడ,ఆగస్టు,25:ప్రజాజ్యోతి.

హైదారాబాద్ లోనీ జలసౌధలో మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి నీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలసి పలు అభివృద్ధి పనులపై చర్చించి, వాటికి నిధులు విడుదల చేయాలని కోరారు.

మిగతా 2 లో

# ప్రభుత్వవిప్,వేములవాడ ఎమ్మెల్యేకు మంత్రి యోగం?

మొదటిపేజీ తరువాయి

## - కొండ సురేఖ వివాదాల వేళ ఆది శ్రీనివాస్ కు దక్కనున్న దేవాదాయ శాఖ?

వేములవాడ,ఆగస్టు,25:ప్రజాజ్యోతి.

తెలంగాణ అధికార కాంగ్రెస్ పార్టీలో మంత్రి కొండ సురేఖ చుట్టూ ముసురుకున్న వివా దాలు రోజురోజుకూ ముదిరి పాకానపడుతున్నాయి.. ఇటీవలఆమెకుమార్తెకొండ.సుస్మితపార్టీఅధిష్టానాన్ని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని ఉ ద్దేశించి బహిరంగం గా చేసిన తీవ్ర వ్యా ఖ్యలు కాంగ్రెస్ వర్గా ల్లో తీవ్ర కలకలం రే పాయి. గతంలోనూ పలు అనవసర వి వాదాలతో పార్టీని ఇరకాటంలో పెట్టిన చరిత్ర ఉండటంతో, ఈ సారి ఆమెపై కఠిన చర్యలు తీ సుకోవాలని సొంత పార్టీ శాసన సభ్యులే ముఖ్యమంత్రిపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. ఈపరిణామాలనేపథ్యంలోమంత్రివర్గపునర్వ్యవస్థీకరణకు శ్రీ కారం చుట్టా లని రేవంత్ రెడ్డి సర్కారుభావిస్తున్నట్లు జోరుగా ప్రచారంసాగుతోంది. కొండ. సురేఖను మంత్రివర్గం నుంచి తప్పించి, ఆ స్థానంలో వేములవాడ శాస నసభ్యుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు అవకాశం క ల్పించాలని రాష్ట్ర కాంగ్రెస్ నా యకత్వం తీవ్రంగాఆలోచిస్తున్నట్లుసమాచారం. బీసీసామాజిక వర్గానికి చెందిన సురేఖ స్థానంలో మరొకబలమైనబీసీనేతనుతీసుకోవడంద్వారాసామాజికసమతుల్యతదెబ్బతినకుండాచు సుకోవచ్చనిఅధిష్టానంభావిస్తోంది. మంచిమనిషి, సౌమ్యుడు, స్థితప్రజ్ఞుడు,శత్రువునుకూడఆదరించేపేరున్న,40సంవత్సరాలనుండి,ఎన్నోకష్టాలు,ఒడిదుడుకులుఅదిగమించి,మున్నూరుకాపుసామాజికవర్గంకోరుకుంటున్న మంత్రి పదవి కేబినెట్, యోగం దాదాపు ఖరారైన ట్లే కనిపిస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అ త్యంత సన్నిహితుడిగా, బీసీ కమ్యూనిటీలోని మున్నూరు కాపు వర్గం నుంచి అసెంబ్లీ లో అధికార పార్టీనుంచిప్రాతినిధ్యం వ హిస్తున్న బలమైన ఏకైక ఎ మ్మెల్యేగా ఉండటం ది. ని వాస్‌కుకలిసివచ్చేప్రధానఅంశంగామారింది.పార్టీకిసుదీర్ఘకాలంగావిధేయుడిగాఉంటూ,ఎలాంటివివాదాలులేకుండాప్రజాదరణపొందుతున్నఆయనకుమంత్రిపదవిఇస్తేఉత్తరతెలంగాణలోపార్టీఇమేజ్,మరింతపెరుగుతుందనికాంగ్రెస్ ,వర్గాలువిశ్లేషిస్తున్నాయి..ఈక్రమంలోనే సురేఖపై వేటువేసి,ఆది. శ్రీనివాస్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడంపై త్వరలోనే అధికారిక నిర్ణయం వెలువడే అవకాశం ఉందని రాష్ట్రంలో ఒకటేచర్చ నడుస్తుంది.

## మంత్రివర్యులుఉత్తమ్,కుమార్ రెడ్డి వివిధ సాగునీటి పనులనిధులమంజూరుకోసం కలిసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మొదటిపేజీ తరువాయి



మిడ్ మానేరు ప్రాజెక్ట్ లో భూములు, ఇండ్లు కోల్పోయిన భూనిర్వాసితులకు, ప్రధానంగా సంకెపల్లి, 18 సంవత్సరాలు నిండిన వారికి, దేవాలయలకు నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు మల్కపేట ప్రాజెక్ట్ ప్యాకేజీ 9, ఎగువ మానేరు,కుడి ఎడమ మెయిన్ కెనాల్ పై అవసరం ఉన్న చోట భూ సేకరణ కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా ఆసిరెడ్డిపల్లి కొచ్చెరువు, సనుగులు ఎర్ర చేరవు పటేల్ చేరవు నీటి విడుదల చేయాలనికోరారు.కథలాపూర్ వరద కాల్వ 52 కిలోమీటర్ వద్ద బ్రిడ్జి నిర్మాణం,ఎస్.ఆర్.ఎస్. పి కాల్వ మాచపూర్ వద్ద బ్రిడ్జి నిర్మాణం, వరద కాల్వ 62 కిలోమీటర్ల వద్ద క్రాస్ రెగ్యులేటర్ ఏర్పాటు చేయాలని, కొండాపూర్ మేడిపల్లి గ్రావిటీ కెనాల్ భూసేకరణ కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు.ఇటీవల కలికోట సూరమ్మ ప్రాజెక్టు ,కాలువల నిర్మాణం కోసం 80 కోట్లు నిధులు విడుదల చేసిందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు విప్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేద్దాం

మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, రామగుండం ఎమ్మెల్యే, పెద్దపల్లి డిసిసి అధ్యక్షుడు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు, మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, పార్టీ సంస్థాగత అంశాలు, ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐఆర్), రాబోయే పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.



# ఉద్యోగుల మహా ధర్నాకు పిలుపు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఉద్యోగుల జాక్ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, పి ఆర్ సి , బకాయి పడ్డ 6 డి.ఏ లు, హెల్త్ కార్డులు, పాత పెన్షన్ విధానం, తదితర సమస్యల పరిష్కార సాధనలో ప్రభుత్వం చేస్తున్న కాలయాపనకు విరుద్ధంగా తెలంగాణ లోని సమస్త ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి దశల వారి ఉద్యమాలు చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు , ఈ కార్యక్రమంలో జాక్) చైర్మన్ ఎలుసాని ప్రవీణ్ కుమార్, కన్వీనర్ సయ్యద్ జబీ, డిప్యూటీ జనరల్ సెక్రటరీ గాజుల సుదర్శన్, బి. సాగర్, మొహమ్మద్ రియాజ్ (టీ ఎన్ జీ వో )శేఖర్ లెక్చరర్ సంఘం, జీ. శ్రీనివాస్ రావ్ (పి ఆర్ టీ యూ ),సుధాకర్ రెడ్డి (డి టీ ఎఫ్ ), రాజలింగం (బి టీ ఎఫ్ ), వి. తిరుపతి (డి టీ ఎఫ్ ), మహేందర్ రావ్ (టీ ఎస్ యూ టీ ఎఫ్ ), బి. నారాయణ (టీ ఆర్ టీ ఎఫ్ ), జె. రాజు (టీ ఎస్ యూ టీ ఎఫ్ ), మొగిలి లక్ష్మణ్ (ఎస్ టీ యూ ), కే రాజు (టీ పి ఎస్ ఎఫ్ ) విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బలరాం గారు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మొక్కలు నాటాలి..

## - పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలి...

### - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### - గంభీరావుపేట మండలం గోరంటాలలో వన మహోత్సవం



**గంభీరావుపేట, ఆగస్టు -25 (ప్రజా జ్యోతి):**

పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మొక్కలు నాటాలని.. వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. అటవీ శాఖ ఆద్వర్యంలో గంభీరావుపేట మండలం గోరంటాలలో మంగళవారం వన మహోత్సవం కింద మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మొక్కలు నాటి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అడవులను అందరూ సంరక్షించాలని పిలుపు నిచ్చారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని వివరించారు. జిల్లా మొత్తం లక్ష్యం 8,65,200 కాగా, 6,89, 212 మొక్కలు నాటి.. 79.66 శాతం లక్ష్యం పూర్తి చేశామని వెల్లడించారు. వన మహోత్సవంలో భాగంగా రెండు మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో ప్రతి ఇంటికి మూడు నుంచి ఐదు మొక్కలు పంపిణీ చేస్తామని, అందరూ నాటి సంరక్షించాలని పిలుపు నిచ్చారు. మునగ మొక్కలు నాటాలని, దీంతో ఆరోగ్య పరంగా ఎన్నో లాభాలు ఉన్నాయని వివరించారు. ప్రతి ఇంటికి ఇచ్చిన తడి, పొడి చెత్త బుట్టలను సద్వినియోగం చేసుకోవాలని, ఇంటి నుంచే చెత్తను వేరు చేసి ఇవ్వాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్లు వాడటంతో



పర్యావరణ ఇబ్బందులు వస్తున్నాయని, అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. మార్కెట్, షాపుకి వెళ్లినప్పుడు బట్ట సంచితో వెళ్లాలని తెలిపారు. ప్రతి ఇంట్లో, అన్ని ఫంక్షన్లలో స్టీల్ ప్లేట్లు, గ్లాసులు వాడాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమురిశెట్టి విజయ, సర్పంచ్ లతిక, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, మిషన్ భగీరథ ఈఈలు అన్వర్, సుమలత, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**సుల్తానాబాద్: ఆగస్టు 25 ( ప్రజా జ్యోతి)**



విద్యార్థుల ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు చేపట్టిన 48 గంటల దీక్షకు మద్దతుగా మంగళవారం సుల్తానాబాద్‌లో మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు సౌదరి మహేందర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మచ్చ విశ్వాస్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.15 వేల కోట్ల ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. బకాయిలతో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.జీవో 97ను ఉపసంహరించాలి: పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నం.97ను వెంటనే ఉపసంహరించుకోవాలని కందుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. డిప్లొమా విద్యార్థులకు ఉన్నత విద్య, ఇంజినీరింగ్‌లో లేటరల్ ఎంట్రీ, ఉద్యోగ అవకాశాలు కొనసాగించేలా ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. విద్యార్థులు, అధ్యాపకులు, సాంకేతిక నిపుణులతో చర్చించి సమస్యను పరిష్కరించాలని సూచించారు.కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు వేల్పుల రాజన్న పటేల్, ప్రధాన కార్యదర్శులు కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్‌కుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మెండే శంకరయ్య, యువ మోర్చా అధ్యక్షుడు కొమ్మిడి రాజేందర్‌రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్క భాగ్యలక్ష్మి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు వడ్లకొండ మహేష్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సుద్దాల జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ

### - మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఎర్రవెల్లి విజయ్

**కోనరావుపేట, ఆగస్టు.26(ప్రజాజ్యోతి)**

కొనరావుపేట మండలం సుద్దాల జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఎర్రవెల్లి విజయ్,తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను, వంటశాల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. భోజనం రుచికరంగా, నాణ్యతగా ఉండాలని వంట సిబ్బందికి సూచించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ పాటించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో రాజీ పడకూడదన్నారు. పాఠశాలలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆంజనేయులు,వంట సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# అనంతరంలో మొక్కలు నాటిన సర్పంచ్ రజిత వెంకటేష్

**ఇల్లంతకుంట ఆగస్టు 25(ప్రజా జ్యోతి)**

మెగా ప్లాంటేషన్ లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో మంగళవారం రోజు ప్రభుత్వ పాఠశాలలో గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గోనెపల్లి లావణ్య వెంకటేశం పంచాయతీ కార్యదర్శి మారుతి ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ ఆశా వర్కర్ అంగన్వాడి టీచర్ సి ఎ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

**చొప్పదండి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):**



చొప్పదండి మండలం రేవెల్లి గ్రామానికి చెందిన కుంటల ప్రమోద్ (30) గ్రామ శివారులో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. తన భార్య ఇంటి నుంచి వెళ్లిపోవడంతో తాగుడుకు బానిస అయ్యాడని పేర్కొన్నారు. జీవితంపై విరక్తి చెంది ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలిపారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

# ప్రత్యామ్నాయ పంటల వైపు రైతుల అడుగులు

## - ఈ సీజన్లో 1700 ఎకరాల్లో ఆయిల్ పామ్, కూరగాయలు, పూల మొక్కల సాగు
## - సత్ఫలితాలు ఇస్తున్న అవగాహన కార్యక్రమాలు
## - క్షేత్రస్థాయిలో ప్రతి వారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలన
## - ఉత్తమ రైతులకు అభినందనలు





**గంభీరావుపేట, ఆగస్ట్ 25(ప్రజా జ్యోతి)**

గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామంలో మంగళవారం కలెక్టర్ గరీమ అగ్రవాల్ సందర్శించి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతుల అడుగులు వేస్తున్నారు. దీర్ఘకాలికంగా ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్, అలాగే కూరగాయలు, పూల తోటల సాగు చేస్తున్నారు. కాలానికి అనుగుణంగా పంటలు సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక దృష్టి.. పక్కా కార్యాచరణ సత్ఫలితాలు ఇస్తున్నాయి. ప్రతి వారం జిల్లా కలెక్టర్ ప్రత్యామ్నాయ పంటలు సాగు చేస్తున్న రైతులను నేరుగా కలిసి సాగు విధానాలు, పంట దిగుబడి, ఆదాయం తదితర వివరాలు సేకరిస్తూ.. ప్రభుత్వ సబ్సిడీలు సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు. వారికి అభినందనలు తెలియజేస్తున్నారు.

### విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు..

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రణాళిక ప్రకారం జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో రైతు వేదికలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో, క్షేత్రస్థాయి ప్రదర్శనలు నిర్వహించారు. ఆయిల్ పామ్, కూరగాయలు, పూల మొక్కల సాగుతో లాభాలను వివరిస్తూ జిల్లాలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు, యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తూ.. కరపత్రాలు రైతులకు పంచి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఉద్యానవన, వ్యవసాయ శాఖ, సహకార శాఖ అధికారులతో నిర్వహించారు. దీంతో జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు 420 ఎకరాల్లో రైతులు వరి సాగు నుంచి ఆయిల్ పామ్ సాగులోకి మారారు.సంప్రదాయ వరిసాగుకు స్వస్తి పలికి 25 నుంచి ముప్పై ఏండ్ల పాటు ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్ తోటల సాగు వైపు రైతులు మారారు. ఈ సీజన్లో జిల్లాలో ఇప్పటివరకు 162 మంది రైతులు 420 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేశారు. మొదటి మూడు ఏండ్లపాటు అంతర పంటలు సాగు చేసి ఆదాయం పొందవచ్చు. ప్రస్తుతం ఆయిల్ పామ్ ఒక టన్నుకు రూ. 23 వేలపైగా ధర ఉంది.

జిల్లాలో సంప్రదాయ వరి సాగుకు స్వస్తి పలుకుతూ.. మిగితా పంటలు సాగు చేస్తున్న ఆదర్శ రైతులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రతి మంగళవారం క్షేత్రస్థాయిలో కలిసి .. సాగు విధానాలు, దిగుబడి, లాభాలు తదితర అంశాలు తెలుసుకొని.. అభినందిస్తున్నారు.గంభీరావుపేట మండలం గజ సింగవరంలో రైతు బోయిని మల్లేశం తనకు ఉన్న మూడున్నర ఎకరాల నుంచి రెండు ఎకరాలలో జూలైలో బంతి పూల సాగు చేపట్టారు. ఈ పంట నాటిన 60-65 రోజుల నుంచి సెప్టెంబర్ నుండి ప్రారంభమై డిసెంబర్ వరకు కొనసాగుతుంది. ప్రతి 2-3 రోజుల వ్యవధిలో పూల కోత చేయవచ్చు, ఇది 60-75 రోజుల పాటు కొనసాగుతుంది. ఎకరానికి సుమారు 45-50 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. రెండు ఎకరాల సాగుకు గాను రైతు రూ. 50 వేల నుంచి రూ. 60వేల వరకు ఖర్చు చేశారు. ఇందులో ఉద్యాన శాఖ ద్వారా విత్తనాలు, ఎరువులకు కలిపి 50% రాయితీ లేదా ఎకరానికి రూ. 8వేల చొప్పున గరిష్టంగా ఐదు ఎకరాల వరకు రాయితీ అందనుంది.

### రైతునుజిల్లా కలెక్టర్ అభినందన..

గజ సింగవరంలో రైతు బోయిని మల్లేశం వరి సాగును వదిలి బంతి పూల సాగు చేస్తుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు? పంట ఎన్ని రోజుల్లో చేతికి వస్తుంది? ఎంత ఆదాయం వస్తుంది? అనే వివరాలను రైతు మల్లేశంను అడిగి తెలుసుకున్నారు. అతడిని శాలువాతో సన్మానించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వరి పంటకు ప్రత్యామ్నాయంగా బంతి పూల సాగు చేయడం అభినందనీయమని కొనియాడారు. మిగితా రైతులు ఆదర్శంగా తీసుకొని తమకు ఉన్న భూమిలో ఆరుతడి పంటలు, కూరగాయలు సాగు చేసి ఆదాయం పొందాలని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని పిలుపునిచ్చారు. పరిశీలనలో సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

## - మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి




**సుల్తానాబాద్: ఆగస్టు 25( ప్రజా జ్యోతి)**

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్‌రావు ఆధ్వర్యంలో, మున్సిపల్ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు అధ్యక్షతన సుల్తానాబాద్ వైశ్యభవన్‌లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గుజ్జుల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.15 వేల కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేస్తున్నాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. బకాయిలు విడుదల చేయకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, జిల్లా పదాధికారులు శనిగరపు రమేష్, గర్రెపల్లి నారాయణస్వామి, కామనే రాజేంద్రప్రసాద్, వెల్లంపల్లి శ్రీనివాస్‌రావు, ఎల్లంకి రాజు, మాట నర్సింగం, చాతరాజు రమేష్, జంగ చక్రధర్‌రెడ్డి, కొమ్ము తిరుపతి యాదవ్, నాగుల మల్యాల తిరుపతి, పర్స సమ్మయ్య, పల్లె ఓదెలు, భూషణవేణి శ్రీనివాస్, కంకణాల జ్యోతిబసు, కందునూరి కుమార్, గజబింకర్ పవన్, చిట్టవేణి సదయ్య, భూసారపు సంపత్, గుడ్ల వెంకటేష్, నూనె మహేష్‌పటేల్, బుర్ర సతీష్‌గౌడ్, శేఖర్ మాస్టర్, ఆగండ్ల శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, వేల్పుల వెంకటేష్, తోట శ్రీనివాస్, సిలువేరు ఓదెలు, పోచంపల్లి ఈశ్వర్, దేశెట్టి సాయికుమార్, కావేరి లచ్చయ్య, కోయల్కర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడల పోటీలకు ఎంపిక

**చొప్పదండి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):**

హనుమకొండలో జరిగే 12వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీలకు చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ పాఠశాల విద్యార్థులు 12 మంది ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ కర్నల్ రాజా దత్త, ప్రిన్సిపల్ కే.శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 26, 27 తేదీలలో జావిలైన్ త్రో,లాంగ్ జంప్, హై జంప్ తదితర కేటగిరిలలో ఈ క్రీడలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ క్రీడలలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.



## తెలంగాణ గౌడ యువజన సంఘం గంభీరావుపేట మండలం అధ్యక్షుడిగా గొల్లపల్లి నరేష్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న యూత్ గౌడ సంఘ సభ్యులు

**గంభీరావుపేట ఆగస్టు 25(ప్రజా జ్యోతి):**

గంభీరావుపేట మండల యువజన గౌడ సంఘం అధ్యక్షునిగా మంగళవారం రోజున సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నారు మండల అధ్యక్షుడిగా గొల్లపల్లి నరేష్ గౌడ్,ఉపాధ్యక్షులుగాకుశిగుంపుల సురేష్ గౌడ్,గుర్రం రాజు గౌడ్,(కొత్తపల్లి) ప్రధాన కార్యదర్శి ఆశయ్యగారి నవీన్ గౌడ్,కోశాధికారి–నారాయణగారి సంతోష్ గౌడ్. కోశాధికారి–పాపగరి హరీష్ గౌడ్, కార్యదర్శులుగా లింగంపల్లి సతీష్ గౌడ్,పాపగారి ప్రశాంత్,గడ్డమీది విజయ్ గౌడ్ పుల్లూరి సంతోష్ గౌడ్ నాగంపేట,నేరేళ్ల శ్రీనివాస్ గౌడ్ మల్లారెడ్డిపేట, బిందె సోమశేఖర్ గౌడ్ లింగన్నపేట,)గుర్రం ప్రవీణ్ గౌడ్.చింతల ఆంజనేయులు గౌడ్,చేరాలా అరవింద్ గౌడ్,దుంపల నితిన్ గౌడ్,ఎర్ర సంతోష్ గౌడ్,సోషల్ మీడియావారియర్,పాపగరి ఆశువర్ధన్ గౌడ్,గొల్లపల్లి చరణ్ గౌడ్,గోపగారి అశృత్ గౌడ్,నాగపూరి పండరి గౌడ్, లను నూతన యువజన గౌడ సంఘ సభ్యులుగా యువజన సంఘ సభ్యులు ఏనుకున్నారు.





# భూముల రీ సర్వే కచ్చితత్వంతో చేయాలి

- వివరాలు పక్కాగా నమోదు చేయాలి- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-గంభీరావుపేట మండలం కుర్దులింగంపల్లిలో భూ భారతి కింద భూముల రీ సర్వే పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**గంభీరావుపేట, ఆగస్టు -25 (ప్రజా జ్యోతి);**

భూ భారతి కింద భూముల రీ సర్వే కచ్చితత్వంతో చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.గంభీరావుపేట మండలం కుర్దులింగంపల్లిలో భూ భారతి కింద రోవర్ యంత్రంతో భూముల రీ సర్వే పనులు కొనసాగుతుండగా, మంగళవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే యంత్రంతో వివరాలు ఎలా తీసుకుంటారో పరిశీలించి.. అడిగి తెలుసుకున్నారు. గ్రామ సరిహద్దు సర్వే పూర్తి అయిందని, ప్రస్తుతం ప్రభుత్వ భూముల సర్వే కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకువెళ్ళారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో భూ భారతి కింద భూముల రీ సర్వే పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో సర్వే పై రైతులకు ముందుగా సమాచారం అందించాలని సూచించారు. భూముల వివరాలను పూర్తి కచ్చితత్వంతో నమోదు చేయాలని స్పష్టం చేశారు.

**బోర్ వెల్ రీచార్జ్ పనుల పరిశీలన...**

గంభీరావుపేట మండలం గజ సింగవరంలో గ్రామ బోర్ వెల్ వద్ద రీచార్జ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. గ్రామంలో ఉన్న రైతులు, గృహ నిర్మాణదారులు బోర్ వెల్ రీచార్జ్ పనులు చేపట్టేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, ఏడీ సర్వే శ్రీనివాస్, ఎంపీడీఓ రాజేందర్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

# మాజీ జాతీయబీసీకమిషన్ చైర్మన్, బి.పి.మండల్,జయంతినివాళి

## - పొలాస.నరేందర్.బీసీసాధికారిత సంఘం

**వేములవాడ,ఆగస్ట్,25:ప్రజాజ్యోతి.**

బీపీ.మండల్,కమీషన్,చేసిన40సిఫారసులనుపాక్షికంగా,అసంపూర్ణంగాకాకుండా,సంపూర్ణంగా,చట్టబద్ధంగా, అమలు చే యాలిసామాజిక, సమన్యాయంకోసం, రాజ్యాంగం అందించిన అవకాశాలను బీసీవర్గాలకు విస్తరించి, రిజర్వేషన్ల అమలుకు జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు...శ్రీబిపిమండల్1918ఆగస్టు25న బీహార్లో జన్మించారని,ఆయన 1968 లోబీహార్, ముఖ్యమంత్రిగా పనిచేశారని, జాతీయ బీసీ క మీషన్ చైర్మన్ గా1979లో కేం ద్రప్రభుత్వంద్వార నియమింపబడి నారని, వెనుకబడిన తరగతుల సామాజిక, విద్య, ఆర్థిక పరిస్థితులపై విస్తృతంగా అధ్యయనంచేసి, సర్వేలుగణాంకాల సేకరణతో వెనుకబడిన తరగతులభ్యున్నతికి చర్యలను గైకొనుటకు గాను 1980 డిసెంబర్ 31న మండల్ కమీషన్ కేంద్ర ప్రభు త్వంకు 40 అంశములతో నివేదికను సమర్పించడం జరిగిందని పొలాస.న రేందర్ అన్నారు.భారత దేశంలో 3,743 వెనుక బడిన కులాలు ఉన్నాయని గు ర్తించి, వెనుక బడిన కులాలు సామాజి కంగా, ఆర్థికంగా, విద్య,ఉపాధి,ఉద్యోగపరంగా,రాజకీయంగా, సంక్షేమ పరంగా తదిత ర అన్ని రంగాల్లో అభివృద్ధి చేం దుటకు గాను బీ పీమండల్ క మీషన్ కేంద్రానికి మొత్తం 40 అంశాలతో సిఫారసు చేయడం జరిగిందని,బీపి మండల్ కమీ షన్ చే సిన 40 సిఫారసుల్లో కొ న్నిమాత్రమేఅమలుజరిగినవి ,మరి కొన్ని పాక్షికంగా అమలు జరుగుచుండే,మరికొన్ని అసలే అమలు జరుగడం లేదని పొలాస నరేందర్ అన్నారు.మండల్ కమీషన్ కేంద్రానికి వెనుక బడిన తరగతుల అభ్యున్నతికి సంబంధించి చేసిన 40సిఫారసులను చట్ట బద్ధంగా, సంపూర్ణంగా,శాస్త్రీయంగా ,పారదర్శకంగా అమలు చేయా లని రా ష్ట్ర బీసీ సాధికారిత సంఘం పక్షాన రాష్ట్రబీసీనేత పొలాస నరేందర్,కేంద్రాన్నికోరారు. 1931 జనగణనప్రకారందేశజనాభాలో బీసీలు52శాతంఉన్నారనిఅంచనావేసి,కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లోబీసీలకు27శాతంరిజర్వేషన్లుకల్పించాలని బీపీ మండల్ కమీషన్



చేసిన సిఫారసులను నాటి ప్రధాని వీపి.సింగ్ 1990లో అమలు చేయుటకు నిర్ణయించగా,బీసీరిజర్వేషన్లవ్యతిరేకులుకోర్టుల ను ఆశ్రయించగా అట్టి రిజర్వేషన్లు 1993లో అమలు జరిగినా వినరేందర్ అన్నారు. ఉద్యోగాలు, విద్య, రాజకీయాల్లో, ఉపాధిలో, ప్రమోషన్లలో,క్రీడల్లో,సంక్షేమంలో ఆయావర్గాలనిష్ప త్తికి అను గుణంగా అవకాశాలుకల్పించినప్పుడే దేశం సమగ్ర స మాజిక సమతుల్యత సాధించబ డుతుంధని నరేందర్ అన్నారు.

# విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

- నాణ్యమైన భోజనం, మెరుగైన వసతులు కల్పించాలి
- గంభీరావుపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ గరీమ అగ్రవాల్





**గంభీరావుపేట, ఆగస్టు -25 (ప్రజా జ్యోతి);**

విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, స్టోర్ రూమ్ పరిశీలించి, తరగతి గదులు, వసతి, తదితర అంశాలపై వివరాలు ఆరా తీశారు. సాధ్యమైనంత త్వరగా తరగతి గదుల నిర్మాణాలు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టి, గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. విద్యాలయంలో నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూడాలని మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, ఇతర సదుపాయాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం నాణ్యమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందించాలని సూచించారు. వంటకు ఉపయోగించే సరుకుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించాలని అన్నారు. సందర్శనలో సర్పంచ్ మల్లుగారి పద్మ, పంచాయితీ రాజ్ ఈఈ సుదర్శన్ రెడ్డి, మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా ఈఈ లు అన్వర్, సుమలత, ఎంపీడీఓ రాజేందర్, జీసీడీఓ పద్మజ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# వన మహోత్సవంలో పచ్చదనానికి శ్రీకారం

- సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్

**కోనరావుపేట,ఆగస్టు.26(ప్రజాజ్యోతి)**

వన మహోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జిన్నా అనూష అనిల్ కుమార్,మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణ సమతుల్యతతో పాటు స్వచ్ఛమైన గాలి లభిస్తుందని తెలిపారు. చెట్లను విచ్చలవిడిగా నరకడం వల్ల భూతాపం పెరిగి వర్షాలు సకాలంలో కురవడం లేదని, ప్రతి ఒక్కరూ మొక్కలను తమ పిల్లల్లా పెంచి కాపాడాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాసం పెల్లి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రజిత,వార్డు సభ్యులు, జాగిరి కిరణ్ గౌడ్,జాగిరి లక్ష్మీ, చిద్రవేణి నరేష్,జిన్నా సమత అర్జున్, ఫీల్డ్ అసిస్టెంట్ మోకానపల్లి శ్రీధర్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# వన మహోత్సవంలో పచ్చదనానికి శ్రీకారం సర్పంచ్ ఎలుక అంజనేయులు

**తిమ్మాపూర్, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి ) :-**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా సర్పంచ్ ఎలుక అంజనేయులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మొక్కలు నాటడం అంటే కేవలం పచ్చదనం పెంచడం మాత్రమే కాదు మన భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించే బాధ్యతను తీసుకోవడ అని అన్నారు. ప్రతి ఒక్కరు కనీసం ఒక మొక్కను నాటి, దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. పాఠశాల ఆవరణలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు వాటికి క్రమం తప్పకుండా నీరు అందించి సంరక్షించాలని పాఠశాల సిబ్బంది, విద్యార్థులకు సూచించారు. పచ్చదనం పెంపొందించడంలో గ్రామ ప్రజలు, విద్యార్థులు,యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ రోజు నాటిన ప్రతి మొక్క రేపటి తరాలకు జీవనాధారం. మొక్కను నాటడమే కాదు అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు సంరక్షించడం మన అందరి బాధ్యత అని సర్పంచ్ ఎలుక అంజనేయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సర్పంచ్



ఎలుక అంజనేయులు ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి వార్డు సభ్యులు కొర్రి వంశీ కనపర్తి చంద్రశేఖర్ బోయిని శంకరయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు బిరం మహేశ్వరి మాజీ ఉపసర్పంచ్ బావండ్ల రాజయ్య బొంగాని రమేష్ మహిళా మండల సమైక్య సంఘం ,సి.సి చంద్రమౌళి సి.ఏ శ్రీధర్ శ్రీలత,స్కూల్ హెచ్.ఎం శ్రీనివాస్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీధర్,ఉపాధ్యాయులు,మాహిళా సంఘ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన 600 యూరియా బస్తాలు స్వాధీనం

- రూ.3.60 లక్షల విలువైన యూరియా..

ఒకరు అదుపులో

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 25 ప్రజా జ్యోతి;**

అక్రమంగా డంప్ చేసి నిల్వ ఉంచిన 600 యూరియా బస్తాలను టాస్క్‌ఫోర్స్, పెద్దపల్లి రూరల్ పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో కాసులపల్లి గ్రామానికి చెందిన అడెపు సంపత్ (43)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాసులు నేతృత్వంలో అధికారులు తనిఖీలు చేపట్టారు. కాసులపల్లి గ్రామంలోని హాకా ఫార్మర్స్ సర్వీస్ సెంటర్‌లో యూరియా బస్తులను అక్రమంగా డంప్ చేసి నిల్వ ఉంచినట్లు టాస్క్‌ఫోర్స్ బృందానికి సమాచారం అందింది. దీంతో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐలు దీకొండ రమేష్, లక్ష్మణ్‌రావు, పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మధుకర్, పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కలిసి సర్వీస్ సెంటర్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 600 యూరియా బస్తాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఒక్కో బస్తా 50 కిలోల బరువు ఉండగా, ఒక్కో బస్తా విలువ రూ.600 చొప్పున మొత్తం యూరియా విలువ రూ.3.60 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న యూరియా బస్తాలతో పాటు అదుపులోకి తీసుకున్న సంపత్‌ను తదుపరి చట్టపరమైన చర్యల కోసం పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించారు. ఈ వ్యవహారంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# బూరుగు పల్లి: రైతులకు శిక్షణ కార్యక్రమం!

**గంగాధర ఆగస్టు 25: (ప్రజా జ్యోతి):**



వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) & వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో గంగాధర మండలం బూరుగుపల్లి రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కె వి కే ప్రధాన శాస్త్రవేత్త డా. వెంకటేశ్వర్లు, & ఆత్మ పథక సంచాలకులు శ్రీ చత్రు నాయక్ హాజరై, మాట్లాడారు. వరి కొయ్యకాళ్ళు కాల్చకుండా ప్రొపెల్ లేదా బయో – డి మందును వేసి 10 రోజులు మురగబెట్టి కలియదున్నలి అని తెలిపారు. ఉద్యాన శాఖ అధికారి స్వాతి మాట్లాడుతూ .. ఆయిల్ పామ్ సాగు, కూరగాయల సాగు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ దూలం కళ్యాణ్ కుమార్, చొప్పదండి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్. ప్రియదర్శిని, మండల వ్యవసాయ అధికారి ఆర్. శ్రీనివాస్,ఆత్మ బీటీఎం స్రవంతీ, రమ్య, గంగాధర మండలం ఏఈవోలు సౌమ్య, సాయికృష్ణ మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మంథనిలో టీజీఈజెఏసి ఉద్యమానికి ఉద్యోగుల మద్దతు

**మంథని, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం టీజీఈజెఏసి రాష్ట్ర కమిటీ ప్రకటించిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా మంగళవారం మంథని యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.కార్యక్రమంలో టీజీఈజెఏసి పెద్దపల్లి జిల్లా చైర్మన్, జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం అన్ని సంఘాలు ఒకే వేదికపై ఐక్యంగా నిలవడం చారిత్రాత్మకమని అన్నారు. పిఆర్ సి అమలు, పెండింగ్‌లో ఉన్న 6 డిఎలు విడుదల, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరణ, హెల్త్ కార్డుల సమర్థ అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపు, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వంటి సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగస్టు 27న జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాను విజయవంతం చేసి, సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం, సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ మహా ధర్నాలో భారీ సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఇది ఒక్క సంఘం ఉద్యమం కాదని, ప్రతి ఉద్యోగి, ఉపాధ్యాయుడు, పెన్షనర్, కార్మికుడి ఆత్మగౌరవ ఉద్యమమని పిలుపునిచ్చారు.టీజీఈజెఏసి పెద్దపల్లి జిల్లా కన్వీనర్, టిజీఓ జిల్లా అధ్యక్షుడు తూము రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి న్యాయమైన హక్కులు సాధించుకునే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. మంథని డివిజన్ ఉద్యోగులు ఆగస్టు 27 జిల్లా ధర్నాకు భారీ సంఖ్యలో తరలివచ్చి ఐక్యతను చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉద్యమ కార్యాచరణకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ ల జిల్లా సంఘం మీ




కార్యదర్శి ఆయిరెడ్డి సందీప్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షురాలు గోపు అనిత, సౌమ్య, స్వప్న, ప్రవీణ్, శ్రీనివాస్, టీజీఓ సంఘం కార్యదర్శి సురేష్, శ్రీనివాస్, రవీంద్రనాథ్, సాజిద్, మంథని యూనిట్ టీఎన్జీఓ అధ్యక్షుడు నూకల శంకర్, కార్యదర్శి పవన్, డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ రెడ్డి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గండు కృష్ణమూర్తి, మంథని యూనిట్ ఉద్యోగులు పాల్గొన్నారు. సమావేశం ముగింపులో ఉద్యోగులందరూ ఐక్యంగా ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## పర్యావరణ పరిరక్షణ.. ప్రతి ఒక్కరి బాధ్యత

### - కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి

**కరీంనగర్ క్రైం, ఆగస్టు 25,(ప్రజాజ్యోతి):**



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని మొక్కలను నాటాలని కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవంలో భాగంగా కరీంనగర్ రూరల్ పోలీసులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు,మంగళవారం దుర్షేడు ప్రభుత్వ పాఠశాలలో,చెల్లబూత్కూర్ గ్రామాల్లో మొక్కలు నాటామని తెలిపారు,మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని సూచించారు,పచ్చదనం పెంపొందించేందుకు ప్రజలు,విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు,ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### - సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి )**

జిల్లావ్యాప్తంగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రోజున జిల్లా కలెక్టరేట్ ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పల్లె సీమల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, ప్రజలకు అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ పంచాయతీ కార్మికులు అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో వెట్టిచాకిరి చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు అందర్నీ రెండవ పిఆర్సి లో గుర్తించి కనీస వేతనం నెలకు 26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలన్నారు. జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దుచేసి కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని కోరారు. రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం మేరకు గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికులందరికీ ప్రతి నెల ఒకటో తారీకు అకౌంట్లో వేతనాలు జమ చేయాలని డిమాండ్ చేశారు. వయసు పైబడి, అనారోగ్యం పాలైన మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పని కల్పించాలని, ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను వెంటనే



నమోదు చేసి పర్మినెంట్ చేయాలన్నారు. గ్రామాల్లో కొందరు సర్పంచులు తమ ఇష్టం వచ్చినట్లు కార్మికులను తొలగిస్తున్నారని ప్రభుత్వం స్పందించి చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. మరణించిన కార్మికుల దాన సంస్కారాలకు కనీసం తక్షణ సహాయం 30 వేలు అందించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల్లో నూటికి 90% బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల వారే పని చేస్తున్నారని, వీరి పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా ఉండడం శోచనీయమన్నారు. రాష్ట్ర సర్కార్ కార్మికుల సమస్యలు పరిష్కరించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ సభ్యులు డి నరేష్ పటేల్ ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత: సర్పంచ్ గుండ వేని లావణ్య

**గంగాధర ఆగస్టు 25: (ప్రజా జ్యోతి):**



పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలంటే విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని వెంకంపల్లి గ్రామ సర్పంచ్ గుండవెని లావణ్య అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గంగాధర మండలంలోని వెంకంపల్లి గ్రమంలో సర్పంచ్ ఆధ్వర్యంలో మంగళవారం పెద్దఎత్తున మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో డి. రాము, ఎస్ఐ బి. వంశీ కృష్ణ, అటవీ శాఖ అధికారి బాపు రాజు, హాజరై మాట్లాడారు.. మొక్కలు నాటడం కార్యక్రమాన్ని ఒకరోజుకే పరిమితం చేయకుండా వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. గ్రామాల్లో పచ్చదనం పెంపొందించడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుండవెని తిరుపతి, ఏపీఓ సత్య ప్రకాష్, ఏఇఓ వెంకట్, చంద్రమౌళి, విఓలు మౌనిక, శైలజ, గ్రామ పాలక వర్గం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే 15 వేల కుటుంబాలకు పూల, పండ్ల మొక్కల పంపిణీ: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

## - ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరంతర సహకారంతో బృహత్కర కార్యక్రమాలు



**వేములవాడ,ఆగస్ట్,25:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణంలోని సుమారు 15 వేల కుటుంబాలకు మరికొద్ది రోజుల్లోనే ఒక పూల మొక్కతో పాటు ఒక పండ్ల మొక్కను అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు పట్టణ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వెల్లడించారు. మంగళవారం పట్టణంలోని నాంపల్లి ఐదో వార్డు పరిధిలోని ఇస్లాం నగర్‌లో పట్టణ కౌన్సిలర్లతో కలిసి వన మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇస్లాం నగర్‌లో సుమారు 500 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, భావి భారత పౌరుల బంగారు భవిష్యత్తు కోసం ప్రకృతి పరిరక్షణను ప్రధాన ధ్యేయంగా ఎంచుకుని, స్వచ్ఛమైన పర్యావరణాన్ని భావితరాలకు కానుకగా అందించడమే లక్ష్యంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారానే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నిరంతర సహకారంతో పట్టణంలో పచ్చదనాన్ని పెంచడమే ధ్యేయంగా వివిధ ప్రణాళికలతో కార్యక్రమాలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. పట్టణంలోని ప్రతి ఇల్లు పచ్చదనంతో శోభిల్లాలనే ఉద్దేశంతో త్వరలోనే ప్రతి కుటుంబానికి పూల, పండ్ల మొక్కలను పంపిణీ చేసేందుకు అన్ని




ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని చెప్పారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించి మహావృక్షాలుగా మార్చాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి, కాలుష్య రహిత పట్టణంగా వేములవాడను తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ముందుకు వచ్చి ఈ వన మహోత్సవ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కమిషనర్ లోకేష్, పలువురు పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండలంలోని 28 గ్రామల ప్రజలు పెన్షన్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి

## - షేక్ ఫిరోజ్ పాషా

**కొనరావుపేట,ఆగస్టు.25(ప్రజాజ్యోతి)**

కొనరావుపేట మండలంలోని 28 గ్రామాల ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఫిరోజ్ ఫాష, తెలిపారు. అర్హులైన వితంతువులు, వికలాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, ఈనెల 31 చివరి తేదీ లోపల దరఖాస్తు చేసుకొని ఈ పథకాన్ని పొందాలని సూచించారు. పెన్షన్ల మంజూరులో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.



# 27న ఉద్యోగ సంఘాల మహాధర్నా

**కరీంనగర్ టౌన్,ఆగస్టు 25 (ప్రజాజ్యోతి )**

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 27న కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించనున్నట్లు జేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహాధర్నా నోటీసును జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, సీపీ గౌస్ ఆలంకు అందజేశారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరణ, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏల విడుదల, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు, ఉద్యోగులుపెన్షనర్ల బకాయిల చెల్లింపును డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. మహాధర్నాకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జేఏసీ సెక్రెటరీ జనరల్ మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి సంఘేం లక్ష్మణరావు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలి

## - ముస్లిం సోదరులతో ఎస్సై

## ప్రత్యేక సమావేశం

**ఇల్లంతకుంట ఆగస్టు 25(ప్రజా జ్యోతి)**

ముస్లింల పవిత్ర పండుగ అయిన మిలాద్ ఉన్నబి పండుగను భక్తిశ్రద్ధల నడుమ జరుపుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల రెండవ ఎస్సై లాక్పతి సూచించారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలతో, సోదరులతో కలిసి పోలీస్ స్టేషన్లో సమావేశాన్ని నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో పండుగను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని, ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.



# వావిలాల ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన వొడితల ప్రణవ్..

**జమ్మికుంట,ఆగస్టు25 (ప్రజాజ్యోతి) :**

జమ్మికుంట మండల పరిధిలోని వావిలాల పిహెచ్సి నీ ఆకస్మికంగా తనిఖీ చేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. ఆసుపత్రి చుట్టూ తిరుగుతూ పేదలకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. ఆసుపత్రి నిర్వహణపై సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు వెళ్తున్నామని, పేదలకు అందించే వైద్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీనిపై జిల్లా కలెక్టర్,సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వావిలాల సర్పంచ్ అర్జున్,మండల అధ్యక్షుడు పరశురామారావు, పొనగంటి మల్లయ్య,సారంగపాణి,సజ్జు జమ్మికుంట,వావిలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం

**వేములవాడ,ఆగస్ట్,25:ప్రజాజ్యోతి.**

వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని డీఎస్పీ ఏ. శ్రీనివాసులు ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించ డం జరిగింది.ఈ సమావేశంలో టౌన్ ఇన్‌స్పెక్టర్ బి. వీరప్రసాద్, ఎస్సై రాహుల్ రెడ్డి తో పాటు ముస్లిం మత పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మిలాద్ ఉన్ నబీ పండుగను శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అ వాంఛనీయ సంఘటనలు చో టుచేసుకోకుండా సోదరభావం తోనిర్వహించుకోవాలనిపోలీసు అధికారులు సూచించారు. పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుం డా పోలీసు శాఖ తరఫున అవ సరమైన భద్రతా చర్యలు చేప డతామని తెలిపారు. అలాగే మత పెద్దలు, ప్రజలు పోలీసు శాఖకు సహకరిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.



# జిల్లాలో నూతనంగా ఏర్పాటుచేసిన రాజన్న ప్రెస్ క్లబ్...

## - ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కొంపల్లి మహేష్ ఏకగ్రీవ ఎన్నిక...

**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 25(ప్రజాజ్యోతి న్యూస్):**

రాజన్న జిల్లా జర్నలిస్టుల ఐక్య వేదిక అయిన రాజన్న ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్టు కొంపల్లి మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా కుమారస్వామి రాయన పట్ల, ప్రధాన కార్యదర్శిగా కర్రల రాజు, జనరల్ సెక్రెటరీ శ్రీగాద గణేష్, కోశాధికారిగా మహమ్మద్ షఫీ, సిరిసిల్ల పట్టణంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఈ సమావేశంలో పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొంపల్లి మహేష్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతి జర్నలిస్టు సోదరునికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడమే నా ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సిరిసిల్లలో నూతనంగా ఏర్పాటైన రాజన్న ప్రెస్ క్లబ్ అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తామని అన్నారు. ఈ సమావేశంలో జర్నలిస్టులు చందు, భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.




# వేములవాడలో విదేశీ కలుపు మొక్కల నిర్మూలనపై అవగాహన సదస్సు

## - పర్యావరణ పరిరక్షణకు సమష్టిగా కృషి చేద్దాం:

## - మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు






**వేములవాడ,ఆగస్ట్,25:ప్రజాజ్యోతి.**

మున్సిపల్ కార్యాలయంలో 'ఈకో ఫాన్ సొసైటీ' ఆధ్వర్యంలో 'థంబ్స్ డౌన్' ప్రదర్శనలి ఆక్రమణ కలుపు మొక్కలతో అడవులు, వ్యవసాయానికి తీవ్ర ముప్పులి స్థానిక జీవవైవిధ్యాన్ని కాపాడుకుందాం: ప్రతిజ్ఞ చేసిన అధికారులు, ప్రజలులి పట్టణంలో కలుపు మొక్కల తొలగింపుకు ప్రత్యేక చర్యలు: మున్సిపల్ కమిషనర్ లోకేష్‌లి ఈకో ఫాన్ సొసైటీ, తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ సంయుక్త సహకారంతో వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఆక్రమణ కలుపు మొక్కల నియంత్రణ, అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం నిర్వహించారు. విదేశీ ఆక్రమణ కలుపు మొక్కల వ్యాప్తి వల్ల స్థానిక పర్యావరణ వ్యవస్థ తీవ్ర ముప్పును ఎదుర్కొంటోందని, వీటిని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ఉద్యమానికి ప్రతీకగా రూపొందించిన ప్రత్యేక "థంబ్స్ డౌన్" సంకేతాన్ని కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు, అధికారులు ప్రదర్శించి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. విదేశీ కలుపు మొక్కల ప్రభావం వల్ల అటవీ ప్రాంతాలు, వ్యవసాయ భూములు, స్థానిక నీటి వనరులు క్రమంగా దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మొక్కలు నేలలోని సారాన్ని పిండేసి స్థానిక జాతులకు చెందిన చెట్లు, మొక్కలు పెరగకుండా అడ్డుకుంటాయని వివరించారు. జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడంతో పాటు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ పరిసరాలు, ప్రజా స్థలాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. మున్సిపల్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు భాగస్వాములై కలుపు మొక్కల నియంత్రణకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.మున్సిపల్ కమిషనర్ లోకేష్ మాట్లాడుతూ.. పట్టణ పరిధిలో ఆక్రమణ కలుపు మొక్కల గుర్తింపు, తొలగింపు ప్రక్రియను ప్రాధాన్యత క్రమంలో చేపడతామని తెలిపారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు పర్యావరణ పరిరక్షణ చర్యలను ముమ్మరం చేస్తామన్నారు. అనంతరం స్థానిక జీవవైవిధ్య పరిరక్షణకు, కలుపు మొక్కల నిర్మూలనకు నిరంతరం కృషి చేస్తామని కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఈకో ఫాన్ సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మెట్టుసాయి సంపత్, రాష్ట్ర సమన్వయకర్త తలారి విక్రమ్, మున్సిపల్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్థానిక కౌన్సిలర్స్, ప్రజలు సంఖ్యలో పాల్గొన్నారు.

# వేములవాడలో కోడెల మృతిపై స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## - రేపు తాను స్వయంగా పరిశీలిస్తానని తెలిపిన విప్

## - సమగ్ర విచారణ జరుపుతామని, ఎవరూ ఆందోళన చెందొద్దని స్పష్టీకరణ

**వేములవాడ,ఆగస్ట్,25:ప్రజాజ్యోతి.**



వేములవాడలోని గోశాలలో ఐదు కోడెలు మృతికి సంబంధించిన ఘటనపై తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. అనారోగ్యంతోనే కోడెలు మృతి చెందినట్లు గోశాల నిర్వాహకులు చెబుతున్నారని, తాను స్వయంగా వెళ్లి పరిశీలిస్తానని స్పష్టం చేశారు. కోడెల మృతికి కారణాలను పూర్తిస్థాయిలో తెలుసుకుంటానని తెలిపారు..కోడెల మృతికి గల కారణాలను తెలుసుకోవడంతో పాటు గోశాల నిర్వహణ, పశువులకు అందుతున్న వైద్యం, ఆహారం తదితర అంశాలను పరిశీలిస్తానని చెప్పారు. అవసరమైన చర్యలు తీసుకుని గోశాలలో అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చూస్తానని హామీ ఇచ్చారు...కోడెల మృతిపై సమగ్రంగా విచారణ జరిపి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# టేకుర్తి మోడల్ స్కూల్లో ఘనంగా వన మహోత్సవం

**ఇల్లందకుంట, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):**

వన మహోత్సవంలో భాగంగా టేకుర్తి మోడల్ స్కూల్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, పాఠశాల ప్రిన్సిపాల్ ఐలయ్య, కార్యదర్శి సురేష్, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ సువర్ణతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించినప్పుడే పచ్చదనం పెంపొందుతుందని వారు తెలిపారు. విద్యార్థులు మొక్కల సంరక్షణపై అవగాహన పెంచుకొని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. వన మహోత్సవ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# సుల్తానాబాద్ బీజేపీలో వర్గ విభేదాలపై చర్చ.. ఒకే రోజు రెండు ప్రెస్‌మీట్లు





**సుల్తానాబాద్, ఆగస్టు 25:( సుల్తానాబాద్)**

పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీలో అంతర్గత విభేదాలపై మరోసారి చర్చ మొదలైంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల డిమాండ్‌తో పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చిన ఆందోళనల్లో భాగంగా మంగళవారం సుల్తానాబాద్‌లో ఒకే అంశంపై రెండు వేర్వేరు ప్రెస్‌మీట్లు నిర్వహించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపింది.సీనియర్ బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి వైశ్య భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించగా.. మరోవైపు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సౌదరి మహేందర్ యాదవ్, మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ తదితరులు ఎస్సార్ గార్డెన్‌లో ఇదే అంశంపై మరో సమావేశం నిర్వహించారు. ఒకే పార్టీకి చెందిన నేతలు ఒకే రోజు, ఒకే అంశంపై వేర్వేరు వేదికలు ఏర్పాటు చేసుకోవడం పార్టీ అంతర్గత పరిస్థితిపై చర్చకు దారితీసింది.

### ఎవరికి వారే.. అన్నట్లుగా!

నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు ఒకే దిశగా సాగాల్సిన సమయంలో నాయకులు వేర్వేరు వేదికలపై తమ కార్యక్రమాలు నిర్వహించడం కార్యకర్తల్లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా ఒక వర్గం నిర్వహించిన సమావేశానికి మరికొందరు నాయకులు దూరంగా ఉండటం, మరో వర్గం నిర్వహించిన కార్యక్రమంలో వేరే నాయకులు కనిపించకపోవడం వంటి పరిణామాలు బీజేపీలో సమన్వయంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

### పార్టీ బలమా.. వర్గాల బలమా?

ఇటీవల కాలంలో నియోజకవర్గంలో బీజేపీకి కొత్త నాయకులు, కార్యకర్తలు చేరుతుండటంతో పార్టీ విస్తరిస్తున్నప్పటికీ.. అదే సమయంలో నాయకత్వ సమన్వయం అంశం చర్చకు వస్తోంది. ఒకప్పుడు నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు కొంతమేర కేంద్రీకృతంగా సాగగా, ప్రస్తుతం పలువురు నాయకులు తమ తమ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం కనిపిస్తోందని పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది.

### కార్యకర్తల్లో అయోమయం

నాయకులు వేర్వేరు వేదికలపై కనిపిస్తుండటంతో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కార్యకర్తల్లో అయోమయం ఏర్పడుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పార్టీకి సంబంధించిన ప్రధాన సమస్యలపై నాయకత్వం ఒకే కార్యాచరణతో ముందుకు సాగితేనే ప్రజల్లో స్పష్టమైన సందేశం వెళ్తుందని పలువురు కార్యకర్తలు పేర్కొంటున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి విద్యార్థుల సమస్యపై పార్టీ పోరాటాన్ని మరింత బలోపేతం చేయాల్సిన సమయంలో అంతర్గత విభేదాల చర్చ తెరపైకి రావడం పార్టీకి ఇబ్బందికర పరిణామంగా మారిందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

### అధిష్ఠానం దృష్టి సారించేనా?

నియోజకవర్గంలో నాయకుల మధ్య సమన్వయం పెంచి, కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకురావాల్సిన బాధ్యత రాష్ట్ర నాయకత్వంపై ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వ్యక్తిగత ఆధిపత్యాల కంటే పార్టీ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇచ్చి నాయకులంతా కలిసి పనిచేస్తేనే బీజేపీకి రాజకీయంగా ప్రయోజనం చేకూరుతుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఈ విభేదాలపై రాష్ట్ర నాయకత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

# ఖండాంతరాల్లో తెలంగాణ జానపద కథ వైభవం.. మిద్దె పరుశరాములు, వినీత్‌లకు సన్మానం

## పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన సత్కారం

**వేములవాడ,ఆగస్టు,25:ప్రజాజ్యోతి.**



అమెరికాలోని ఓక్లాండ్ వేదికపై తెలంగాణ జానపద కళారూపమైన ఒగ్గు కథను అద్భుతంగా ప్రదర్శించి స్వగ్రామమైన వేములవాడకు తిరిగొచ్చిన కళాకారులు మిద్దె పరుశరాములు, వినీత్‌లను మంగళవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ అభినందన కార్యక్రమానికి వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరై కళాకారులను శాలువలతో సత్కరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, ఒగ్గు కళా రంగంలో మిద్దె రాములు కుటుంబం చేసిన సేవలను కొనియాడారు. తరతరాలుగా ఈ కళను కాపాడుకుంటూ, ఖండాంతరాల్లో తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పడం అభినందనీయమన్నారు. జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి జన్మించిన పుణ్యభూమి హనుమాజీపేటలోనే ఒగ్గు కథా సామ్రాట్ మిద్దె రాములు కూడా జన్మించి, కళారంగానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చారని గుర్తుచేశారు.మిద్దె రాములు వారసత్వాన్ని అందిపుచ్చుకొని మూడో తరం ప్రతినిధిగా ఆయన మనవడు ఒగ్గు కళా రంగంలో అంచలంచెలుగా ఎదుగుతుండటం ఎంతో గర్వకారణమని ఆకాంక్షించారు. సుదూర తీరాలైన అమెరికా వేదికపై మన మట్టి వాసనలను, జానపద కళలను సగర్వంగా ప్రదర్శించి వేములవాడ ప్రాంత కీర్తి ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా నలుదిశలా చాటిచెప్పడంపై ఆయన తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మిద్దె రాములు వారసులు ఈ కళారంగంలో మరిన్ని శిఖరాలను అధిరోహించి, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుం మధు, పట్టణ కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళాకారులను అభినందించారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థి

**సుల్తానాబాద్, ఆగస్టు 25( ప్రజా జ్యోతి )ఆగస్టు 25:**

పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్) విద్యార్థి ఎం. అక్షిత్‌కుమార్ ప్రతిభ కనబరిచాడు. అండర్-16 బాలుర లాంగ్‌జంప్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఈ నెల 26, 27 తేదీల్లో హనుమకొండలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అక్షిత్ కుమార్ పాల్గొననున్నాడు.విద్యార్థి ప్రతిభ పై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేసి అభినందించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ రాణించి పాఠశాలకు, సుల్తానాబాద్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థికి శిక్షణ అందించిన కోచ్ సత్యంను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సునీత, మేనేజర్ శివ, పీఈటీలు సతీష్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# నిమ్మపల్లి గ్రామంలోని ఇళ్లలో దొంగతనాలు

- తాళాలు పగులగొట్టి నగదు బంగారం వెండి చోరీ
- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఎస్సై

**కోనరావుపేట, ఆగస్టు.25(ప్రజాజ్యోతి)**

కొనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో కుంచం రాజు,యొక్క బంగారు కమ్మలు, ముక్కుపుడకలు, అలాగే పది వేల నగదు, తోకల లత ది ఆరు తులాల వెండి పట్టీలు 15 గురిజలు బంగారు కమ్మలు, సూర మహేందర్ ,ఇంట్లో రెండు తులాల వెండి మొలతాడు ముక్కుపుడక గుర్తుతెలియని వ్యక్తులు ఇళ్ల తాళాలు పగులగొట్టి ఇంట్లోకి చొరబడి దొంగతనాలకు పాల్పడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు కోనరావుపేట ఎస్ఐ రామ్మోహన్, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దొంగతనాలకు పాల్పడిన వారిని త్వరలోనే గుర్తించి పట్టుకుంటామని ఎస్ఐ తెలిపారు. ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే కోనరావుపేట పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, నేరాల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

# పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, ప్లాస్టిక్ నివారణ కార్యక్రమాలపై రూపొందించిన అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్

**ఇల్లంతకుంట ఆగస్టు25 (ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగం నివారణ అంశాలపై రూపొందించిన అవగాహన పోస్టర్‌ను సర్పంచ్ మామిడి రాజు పాలకవర్గ సభ్యులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మామిడి.రాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి నాలుగు రకాల చెత్త డబ్బాలను అందించి, తడి చెత్త, పొడి చెత్త, ఎలక్ట్రానిక్ వస్తువులు, శానిటరీ నాప్కిన్స్‌ను వేర్వేరుగా సేకరించే విధానాన్ని అమలు చేస్తున్నాం. ప్రజలందరూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, ఇంటి వద్దే వేరు చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి అందించాలన్నారు. అలాగే మన గ్రామంలో నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను గుర్తించి గ్రామపంచాయతీకి సమాచారం అందించిన వారికి రూ. 1,016/- ప్రోత్సాహక బహుమతి అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.బిమన గ్రామ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కోసం



ప్రభుత్వం, సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా గ్రామసభ ద్వారా తీసుకునే నిర్ణయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఇది ఒక్క గ్రామపంచాయతీ బాధ్యత కాదు మనందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మూగు నాగరాజు శర్మ, వార్డు సభ్యులు దయ్యాల శ్రీలతమహేష్, ఎర్రోజు దీపికరవితేజ, మామిడి సుశీల, మామిడి శ్రీనివాస్, చేరాల వంశీకృష్ణ, రాకం సుమన్, కొట్టే ప్రమీలవెంకన్న, అంతటి శ్రీకాంత్, కూనబోయిన ఎల్లవ్వదేవయ్య, కూనబోయిన రఘు, గ్రాజూ డైరెక్టర్ ఒగ్గు రమేష్ పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ వేణు, మామిడి రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# గిద్దె పెరుమాండ్ల మైదానంలో ఘనంగా వన మహోత్సవం

## - మొక్కలు నాటిన వన్‌టౌన్ సీఐ రాంచందర్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్

**కరీంనగర్ టౌన్,ఆగస్టు 25( ప్రజాజ్యోతి)**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవ కార్యక్రమం నగరంలో ఉత్సాహంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా నగరంలోని 11వ డివిజన్‌తో పాటు 10వ డివిజన్ పరిధిలోని గిద్దె పెరుమాండ్ల మైదానంలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ రాంచందర్‌రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య, ఎస్ఐ శేఖర్ హాజరై మొక్కలు నాటారు. అనంతరం సీఐ రాంచందర్‌రావు, ఎస్ఐ శేఖర్‌లను మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా చేపట్టాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు చెట్ల పెంపకం ఎంతో కీలకమని, ప్రభుత్వం చేపడుతున్న వన మహోత్సవంలో ప్రజలు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని కోరారు.మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించి పెద్ద చెట్లుగా పెంచినప్పుడే వన మహోత్సవం లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్లీ వాకర్స్ జీపీ గ్రౌండ్ మాజీ అధ్యక్షుడు బుర్ర జగదీశ్వర్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి విష్ణుభక్తుల రాజేందర్, కేసీ మూర్తి, ప్రస్తుత అధ్యక్షుడు గంగ తిరుపతి, కార్యదర్శి బత్తిని మధుసూదన్ గౌడ్, కోశాధికారి కొండ రాజయ్య గౌడ్, వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం ప్రమాదాలను నివారిద్దాం

- రోడ్డు భద్రతపై విద్యార్థులతో అవగాహన కార్యక్రమం.
- ఎస్.ఐ రామ్మోహన్

**కొనరావుపేట, ఆగస్టు.25(ప్రజాజ్యోతి)**




ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని కొనరావుపేట ఎస్సై రామ్మోహన్ అన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించరూ.ఈసందర్భంగా విద్యార్థులు నాటకీయ రూపంలో హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ ప్రాధాన్యత, ర్యాష్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, మైనర్ డ్రైవింగ్ అనర్థాలు, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం ఎస్.ఐ మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమాలు పాటించడం వలన ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు.

# పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, మళ్లింపుపై కఠిన చర్యలు

- సివిల్ సప్లైస్, పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన సీపీ అంబర్ కిషోర్ ఝా

**మంథని, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లాలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, అక్రమ నిల్వ, మళ్లింపును అరికట్టేందుకు పోలీస్, సివిల్ సప్లైస్ అధికారులు సమన్వయంతో పనిచేసి కఠిన చర్యలు చేపట్టాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు.పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టే చర్యలపై సిపి పోలీస్, సివిల్ సప్లైస్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేయడం, మళ్లించడం వల్ల వారికి నష్టం కలుగుతుందని సీపీ పేర్కొన్నారు.పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా సేకరించడం,నిల్వ చేయడం,ఇతర ప్రాంతాలకు తరలించడం, మళ్లించడం వంటి కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులతోపాటు, వారి వెనుక ఉన్న నెట్‌వర్క్‌లపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. అక్రమ రవాణాకు సహకరించే వ్యక్తులు, వాహనదారులు, నిర్వాహకులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అక్రమ రవాణాకు అవకాశం ఉన్న మార్గాలు, సమస్యాత్మక ప్రాంతాలపై నిరంతరం నిఘా ఉంచడంతోపాటు, అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. అక్రమ రవాణా వెనుక ఉన్న ప్రధాన సూత్రధారులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సీపీ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు, సివిల్ సప్లైస్ అధికారులు శ్రీనాథ్ (డీసీఎస్‌వో), సంతోష్ సింగ్ (డీటీ, పెద్దపల్లి), ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# ప్రపంచస్థాయిలో బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలి

## - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

## - అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఆగస్టు-25 (ప్రజాజ్యోతి)**

తెలంగాణను దేశ, విదేశీ పర్యాటకులకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా తీర్చిదిద్ది 'బ్రాండ్ తెలంగాణ'ను ప్రపంచస్థాయిలో బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు.వర్షాభావ పరిస్థితులు, నీట్‌పీజీ పరీక్ష ఏర్పాట్లు, పర్యాటక అభివృద్ధి తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి హాజరయ్యారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని, ప్రతి జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. యాదాద్రి, భద్రాచలం, బాసర, వరంగల్, ఆలంపూర్, కీసరగుట్ట, కల్వకుర్తి, మెదక్, నల్గొండ, పోచంపల్లి, కరీంనగర్, చార్మినార్, గోల్కొండ, మేడిగడ్డ, మణుగూరు, ఏటూరునాగారం, నాగార్జునసాగర్, మహబూబ్‌నగర్, నర్సాపూర్, చేర్యాల తదితర ప్రాంతాలతో పాటు బౌద్ధ సర్క్యూట్‌లను సమగ్ర పర్యాటక గమ్యస్థానాలుగా అభివృద్ధి చేయాలని సీఎస్ సూచించారు.పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, శుభ్రత, సూచిక బోర్డులు, ఇతర సందర్శకుల సౌకర్యాలను మెరుగుపరచాలని ఆదేశించారు. ప్రతి ప్రత్యేక పర్యాటక ప్రాంతానికి స్పష్టమైన అభివృద్ధి కార్యాచరణ, బాధ్యతలు, కాలపరిమితి రూపొందించి పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు. స్థానిక కళలు, హస్తకళలు, స్థానిక ఆహారం, సంస్కృతికి ప్రాధాన్యతనిస్తూ స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, హోమ్‌స్టేలు, స్థానిక గైడ్ సేవలను ప్రోత్సహించాలని తెలిపారు.తెలంగాణ సంస్కృతి, కళలు, హస్తకళలు, చారిత్రక వారసత్వం, స్థానిక ఆహారం, పండుగలు, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా 'బ్రాండ్ తెలంగాణ'కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని సీఎస్ తెలిపారు. ఫెయిర్లు, ఫెస్టివల్స్, వారసత్వ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. సమగ్ర తెలంగాణ పర్యాటక పోర్టల్, కృత్రిమ మేధ ఆధారిత ప్రయాణ ప్రణాళికలు, రియల్‌టైమ్ డేటా వ్యవస్థల ద్వారా పర్యాటకులకు సులభతరమైన, వ్యక్తిగతీకరించిన సేవలు అందించాలని తెలిపారు. పర్యాటక ప్రాంతాల సహజ, చారిత్రక ప్రత్యేకతలను కాపాడుతూ పర్యావరణహితంగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు.ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్‌పీజీ 2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాల్లో 17,627 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్ష ఉదయం 9 గంటలకు



ప్రారంభమై మధ్యాహ్నం 12.30 గంటలకు ముగుస్తుందని, అభ్యర్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్, జనరేటర్ బ్యాకప్, వెంటిలేషన్ తదితర మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉండేలా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సీఎస్ తెలిపారు. అభ్యర్థుల గుర్తింపు, తనిఖీలను నిబంధనల ప్రకారం నిర్వహించాలని, మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ పరికరాలు, ఏఐ గ్లాసెస్, స్పై కెమెరాలు తదితర నిషేధిత వస్తువులను అనుమతించరాదని ఆదేశించారు. ప్రశ్నాపత్రాల భద్రత, గోప్యతకు పూర్తి రక్షణ కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.రాష్ట్రంలో ప్రస్తుతం 22 శాతం లోటు వర్షపాతం నమోదైందని, సెప్టెంబర్ చివరి వరకు పెద్దగా వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ నిపుణులు సూచించినట్లు సీఎస్ తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.20 కోట్ల ఎకరాల్లో పంటల సాగు జరిగిందని, గత వానాకాలంలో సుమారు 1.38 కోట్ల ఎకరాల్లో సాగు జరిగినట్లు తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు, సాగునీరు, తాగునీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, మిషన్ భగీరథ, నీటి పారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యలను పరిష్కరించాలి

## - రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి- సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి

## - అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఆగస్టు-25: (ప్రజాజ్యోతి)**

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పునరావాసంపునరావాస పునరుద్ధరణ (ఆర్అండ్ఆర్) సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశించారు.సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యలపై రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మంగళవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయ సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, నిర్దేశిత ఆయకట్టుకు సాగునీరు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సుమారు రూ.2,800 కోట్ల నిధులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే రూ.1,080 కోట్లు జిల్లా కలెక్టర్ల పీడీ ఖాతాలకు చేరాయని, అవసరమైతే మరో రూ.6 వేల కోట్లను ఒకేసారి విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు.ప్రాజెక్టుల వారీగా అవసరమైన భూసేకరణ, పెండింగ్‌లో ఉన్న ఆర్అండ్ఆర్ చెల్లింపులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. వచ్చే 45 రోజుల్లో అన్ని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యలను పరిష్కరించేలా అధికారులు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ క్యాలెండర్ సంవత్సరంలో భూసేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యల పరిష్కారానికి రూ.6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు. భూసేకరణను చీఫ్ ఇంజినీర్లు ఒక సవాల్‌గా తీసుకుని యుద్ధప్రాతిపదికన పనిచేయాలని మంత్రి సూచించారు. రెవెన్యూ అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. భూసేకరణ, ఆర్అండ్ఆర్‌కు సంబంధించిన టోకెన్లను త్వరితగతిన క్లియర్ చేయడంతో పాటు భూసేకరణ అవార్డులను వీలైనంత త్వరగా పాస్ చేయాలని తెలిపారు.రైతులకు న్యాయమైన పరిహారం అందించి భూమిని సకాలంలో సేకరించాలని మంత్రి సూచించారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సమస్యల్లో ఎలాంటి అవరోధాలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని, అవసరమైన అంశాలను తన దృష్టికి నేరుగా తీసుకురావచ్చని కలెక్టర్లకు మంత్రి తెలిపారు. కలెక్టర్లు నీటిపారుదల శాఖ కార్యదర్శితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు.దేశంలోనే ఒకేసారి భూసేకరణ కోసం భారీగా నిధులు అందుబాటులోకి తీసుకురావడం ఒక గొప్ప అవకాశమని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అధికారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కుమారస్వామి, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి దయాకర్, తదితరులు పాల్గొన్నారు.





# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత మానకొండూర్ - ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**తిమ్మాపూర్, ఆగస్టు 25(ప్రజాజ్యోతి)**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామపంచాయతీలో మానకొండూర్ నియోజకవర్గంలో వన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు.మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పంచాయతీ ఆవరణలో పలు మొక్కలు నాటి వాటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం కారణంగా అనేక అనర్థాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వర్షపాతం అసమతుల్యత వంటి సమస్యలకు పర్యావరణ కాలుష్యం కూడా ఒక కారణమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రస్తుతం ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు బాధ్యతగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.పర్యావరణ సమతుల్యతను సాధించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రతిష్మాత్మకంగా చేపట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. పెద్ద సంఖ్యలో మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కేవలం మొక్కలు నాటడంతో కార్యక్రమం పూర్తికాదని, వాటిని కాపాడి పెంచినప్పుడే వన మహోత్సవ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు.ప్రతి కుటుంబం కనీసం కొన్ని మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు.మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని, భూగర్భ జలాల పరిరక్షణకు కూడా దోహదపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వన మహోత్సవంలో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని



కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండారి రమేష్ గౌడ్ , నుస్తులాపూర్ పాక్స్ చైర్మన్ మొరపల్లి రమణారెడ్డి, ఎంపీడీవో నంగునూరు రాజీవ్ మల్హోత్రా, ఎంపీ ఓ శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ పొన్నాల సంపత్,ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి, జి పి ఏపీఎం సంపత్, ఫారెస్ట్ జిల్లా రేంజ్ ఆఫీసర్,డీఆర్ఓ కిరణ్మయి,చైతన్య ఆనంద్,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అన్వర్ హుసేన్, మాజీ ఎంపీపీలు కుంట రాజేందర్ రెడ్డి,శ్రీగిరి రంగారావు,పార్టీ నాయకులు అల్లాడి రఘునాథరావు, బైరి చంద్రమౌళి, మామిడి అనిల్ కుమార్, బుధాకరు శ్రీనివాస్, గూడ కమలాకర్,కనకమల్లు, కొండల్ రెడ్డి,అంకూస్,పోతుగంటి శ్రీనివాస్,ఆశ వర్కర్లు,అంగన్వాడీ టీచర్స్,మాత్మ నగర్ స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

---

# పేదలకు మెరుగైన వైద్యం.. ధర్మారం అభివృద్ధికి ప్రత్యేక నిధులు

## - రూ.1.56 కోట్లతో పీహెచ్‌సీ భవనం.. రూ.12 లక్షలతో అంగన్వాడీ భవనం ప్రారంభం

## - 18,106 ఫుడ్ సెక్యూరిటీ స్మార్ట్ కార్డుల పంపిణీ

**ధర్మారం,ఆగస్టు 25(ప్రజా జ్యోతి):**

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ధర్మారం మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం ధర్మారం మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంత్రి పర్యటించారు.ఈ సందర్భంగా రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్వాడీ నూతన భవనాన్ని, రూ.1.56 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డులో కలెక్టర్‌తో కలిసి లబ్ధిదారులకు ఫుడ్ సెక్యూరిటీ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. మండలంలో మొత్తం 18,106 ఫుడ్ సెక్యూరిటీ స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ తో కలిసి మంత్రి లక్ష్మణ్ కుమార్ మొక్క నాటారు

### బంజరుపల్లిని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక

మండలంలోని బంజరుపల్లె గ్రామాన్ని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు మంత్రి తెలిపారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ధర్మారం మండల కేంద్రంలో ఒక ఎకరం భూమిని కేటాయించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం చేపడతామని మంత్రి వెల్లడించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.

### ధర్మారానికి ప్రత్యేక నిధులు

ధర్మారం మండల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని మంత్రి అడ్లూరి హామీ ఇచ్చారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం తదితర రంగాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. గత ప్రభుత్వం 2014 నుంచి 2023 వరకు రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో అనేక మంది పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి విమర్శించారు. ప్రస్తుతం అర్హులైన పేదలకు ఫుడ్ సెక్యూరిటీ స్మార్ట్ కార్డులు అందిస్తూ ఆ సమస్యను పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు.

### ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు

మండలంలో ప్రభుత్వ భూముల సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. బొమ్మరెడ్డిపల్లి, నర్సింగాపూర్ గ్రామాల్లో ప్రభుత్వ భూములను పరిరక్షించినట్లు గుర్తు చేశారు. ఖిలావనపర్తిలో భూసర్వేను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.బొమ్మరెడ్డిపల్లి గ్రామంలో యువతకు నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు మంత్రి వివేక్ వెంకటస్వామితో మాట్లాడి చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఎర్రగుంటపల్లి శివారు నుంచి జక్కన్నపల్లి వరకు రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరిస్తున్నట్లు వెల్లడించారు.

### 70 గ్రామాల్లో సమగ్ర భూసర్వే



జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లాలో భూభారతి కార్యక్రమం కింద 70 గ్రామాల్లో భూముల సమగ్ర సర్వే చేపట్టినట్లు తెలిపారు. ధర్మారం మండలంలోని ఐదు గ్రామాలను ఎంపిక చేయగా, పైడి చింతలపల్లి గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేసి భూసర్వేను పూర్తి చేసినట్లు వివరించారు. పట్టాదారుల భూములన్నింటికీ భూధార్ కార్డులు కేటాయించడం ద్వారా భూముల పరిరక్షణకు మరింత భరోసా కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మారం సర్పంచ్ దాగేటి రాజేశ్వరి, పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, డీఎస్ఓ శ్రీనాథ్, తహసీల్దార్ దురిశెట్టి శ్రీనివాస్, ఎంపీడీవో వేముల సుమలత, ధర్మారం పీహెచ్‌సీ వైద్యులు అనుదీప్, సుస్మిత, డీసీసీబీ ప్రధాన కార్యదర్శి, ధర్మారం మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, కార్యదర్శి కొత్త నరసింహులు, మాజీ ఏఎంసీ చైర్మన్ రూప్ల నాయక్, మాజీ ఎంపీపీ కొడారి హనుమయ్య, యూత్ అధ్యక్షుడు సోగాల తిరుపతి, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి ఓరం చిరంజీవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాడే సూర్యనారాయణ,దేవి జనార్ధన్, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రామ్ చందర్ రావు నిరాహార దీక్షకు కరీంనగర్ జిల్లా బిజెపి నేతల సంఘీభావం

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 25( ప్రజాజ్యోతి )**

ఫీజుల బకాయి, బిజెపి లడాయి కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు చేపట్టిన రెండు రోజుల నిరాహార దీక్షకు కరీంనగర్ జిల్లా బిజెపి శ్రేణులు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. కరీంనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సాయిని మల్లేశం నేతృత్వంలో మంగళవారం రోజున జిల్లాకు చెందిన పలువురు ప్రముఖ నాయకులు రాష్ట్ర అధ్యక్షులను కలిశారు. రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు చేపట్టిన నిరాహార దీక్షకు జిల్లా తరపున ఘనంగా సంఘీభావం ప్రకటిస్తూ, ఆయనను నేరుగా కలిసి తమ మద్దతును తెలియజేసి నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విషయంలో మొండివైఖరి వీడి, తక్షణం బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ను ఆగం చేసి చెలగాటమాడుతామంటే బిజెపి చూస్తూ ఊరుకోదని , విద్యార్థులకు అండగా నిలిచి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు నేతృత్వంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రావును కలిసిన వారిలో బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం తో పాటుగా పాటు , మాజీ అధ్యక్షులు గంగాడి, రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,గుర్రాల వెంకట్ రెడ్డిపుప్పాల రఘు , బారి జితేందర్, నరసింహ రాజు, గుంజెటి శివ,విమల్ జి. రమేష్ రాహుల్ ,పి. రమేష్ ,గుర్రం వెంకటేష్, మనోహర్, ఆడిచెర్ల రాజు, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరెళ్ల ప్రవీణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సంగా నరేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ , కిసాన్ మోర్చా అధ్యక్షుడు మోతె గంగారెడ్డి, మండల అధ్యక్షులు నికేష రవీందర్, పరశురామ్ నరేష్ తిరుపతి రాజు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి లు ఉన్నారు.



# తెలంగాణ ఉద్యమ కళాకారుడు ఉగ్గేతిరుపతి మృతి కళారంగానికి తీరని లోటు

**కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)**

ఉద్యమ పాటలతో తెలంగాణ ఉద్యమాన్ని డప్పు దరువు ఆటపాటలతో ఉర్రూతలూగించిన మహా గొప్ప కళాకారుడు తిరుపతి మృతి. కళా రంగానికి తీరని లోటని పలువురు టిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు. నాయకులుకొనియా డారు. కూనారం గ్రామంలో గల తన కుటుంబాన్ని మాజీ జెడ్పీటిసి వంగల తిరుపతిరెడ్డి. మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ కుమార్. మాజీ ఎంపీటీసీ కొల్లూరి రమాదేవి రాజమల్లు. సర్పంచ్ మంథని రాజయ్య. సింగిల్ విండో మాజీ చైర్మన్ కొట్టే సమ్మయ్య. కొట్టే రవి. ఉప సర్పంచ్ తిరుపతి. యూత్ టిఆర్ఎస్ నాయకుడు కుంభం రాజు. శ్రీశైలం .రవీందర్ తదితరులు మంగళవారం రోజున మృతిని కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వెలబుచ్చారు ఆర్థిక సహాయంగా 5 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో. టిఆర్ఎస్ నాయకులు. కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# వేములవాడలో పారిశుధ్య పనుల పరిశీలన..

## పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

- దోమల నివారణకు బ్లీచింగ్, ఫాగింగ్ వేగవంతం చేయాలి: పుల్కం రాజు ఆదేశం
- వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు





**వేములవాడ,ఆగస్టు,25:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణంలో వర్షాకాలం నేపథ్యంలో పారిశుధ్య పనులను కమిషనర్ లోకేష్ తో కలసి పట్టణ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించిన ఆయన మురుగు కాలువల నిర్వహణ, చెత్త తరలింపు ప్రక్రియను ప్రత్యక్షంగా తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ముందస్తు జాగ్రత్త చర్యలు తప్పనిసరని చైర్మన్ తెలిపారు. పట్టణంలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నిరంతరం ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ పిచికారీ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు మురుగు కాలువల్లో పూడిక తీత పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సిబ్బందికి స్పష్టం చేశారు. పరిసరాల పరిశుభ్రత నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ నీరు లేకుండా చూసుకోవడం ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడాలని కోరారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా మునిసిపల్ వాహనాలకే అందించాలని, పారిశుధ్య నిర్వహణకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# 'శ్రీకృష్ణ సేవా విద్యా చైతన్య యాత్ర'కు ఘన స్వాగతం

**ధర్మారం, ఆగస్టు 25(ప్రజా జ్యోతి):**

యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'శ్రీకృష్ణ సేవా విద్యా చైతన్య యాత్ర' మంగళవారం పత్తిపాక గ్రామానికి చేరుకుంది.గ్రామానికి విచ్చేసిన యాత్రకు పత్తిపాక గొల్ల కురుమ సంఘం సభ్యులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా యాదవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మారన్ తిరుపతి యాదవ్‌ను జిల్లా జనరల్ సెక్రెటరీ గొల్ల కాపర్ల సంఘం మేకల నరసయ్య యాదవ్‌తో పాటు గొల్ల కురుమ సంఘం సభ్యులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. జ్ఞాపికగా ఒక మొక్కను అందజేసి, అనంతరం ఆ మొక్కను గ్రామంలో నాటారు.

**విద్యార్థుల భవిష్యత్తు కోసం వసతి గృహం**

గొల్ల, కురుమ, యాదవ విద్యార్థుల విద్యాభివృద్ధి, భవిష్యత్తు కోసం ఏర్పాటు చేయతలపెట్టిన వసతి గృహ నిర్మాణానికి నిధుల సేకరణలో భాగంగానే ఈ యాత్రను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామంలోని యాదవ కుటుంబ సభ్యులతో ట్రస్ట్ చైర్మన్ సమావేశమై వసతి గృహం ఏర్పాటు ఆవశ్యకత, విద్య ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు ప్రతి



ఒక్కరూ సహకరించాలని కోరారు. నర్సింగాపూర్ శ్రీకృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు,అనంతరం యాత్ర బృందం సమీపంలోని నరసింహాపూర్ అభయ శ్రీకృష్ణ ఆలయాన్ని సందర్శించింది. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీకృష్ణ సేవా విద్యా చైతన్య యాత్ర విజయవంతంగా కొనసాగాలని స్వామివారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పత్తిపాక గొల్ల కురుమ సంఘం ప్రతినిధులు, యాదవ సంఘం నాయకులు, పెద్ద సంఖ్యలో యాదవ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో మొక్కలు నాటిన సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి

**ముత్తారం, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)**



మండలంలోని ఓడేడు గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ పేర్కొన్నారు. విద్యార్థులు మొక్కల సంరక్షణపై అవగాహన పెంచుకొని, నాటిన మొక్కలను క్రమం తప్పకుండా సంరక్షించాలని సూచించారు. గ్రామంలో పచ్చదనాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ కార్యదర్శి బూర్ల రాజేందర్ వార్డు సభ్యులు కొలిపాక లక్ష్మి ఫీల్డ్ అసిస్టెంట్ రత్న సురేష్ కారోబార్ అక్కపాక ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మనస్థాపంతో వృద్ధురాలు ఆత్మహత్య

**మంథని, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):**

మంథని మండలం ధర్మారం గ్రామానికి చెందిన తోటపల్లి పోచమ్మ (67) అనే వృద్ధురాలు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. మంథని ఎస్ఐ సందీప్ కుమార్ కథనం ప్రకారం సంతానం లేనందున తోటపల్లి వెంకటస్వామిని 3 సంవత్సరాల వయస్సులో దత్తత తీసుకుని పెంచుకున్నది. ఆమె భర్త కొమురయ్య 3 సంవత్సరాల క్రితం మరణించడంతో మనస్తాపానికి గురైంది. మానసిక వేదనకు గురైన పోచమ్మ పురుగుల మందు త్రాగి అస్వస్థతకు గురికాగా, మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు . పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. మరణంపై ఎవరిపైనా అనుమానం లేదని వెంకటస్వామి పేర్కొన్నట్టు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.

# రైతాంగానికి, మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట

- రూ.1.39 కోట్లతో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- 600 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ
- 60 మంది కాశ ముస్లిం లబ్ధిదారులకు రాతి కటింగ్ యంత్రాలు
- సబ్బితంలో వన మహోత్సవంలో మొక్కలు నాటిన ప్రభుత్వ విప్ విజయరమణ రావు





**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 25 ప్రజా జ్యోతి:**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగం, మైనారిటీలు, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆయన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

### వ్యవసాయ మార్కెట్లో రూ.1.39 కోట్లతో అభివృద్ధి పనులు

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌లో రూ. 1.39 కోట్ల నిధులతో డ్రైన్, ప్లాట్‌ఫాం, నూతన మరుగుదొడ్ల బ్లాక్ నిర్మాణాలకు మార్కెట్ చైర్మన్, స్థానిక నాయకులతో కలిసి విజయరమణ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డులో రైతులకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఎలాంటి గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో సంబంధం లేకుండానే చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తున్నామని పేర్కొన్నారు. గత పాలకులు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందిస్తామని చెప్పి చివరకు ప్రాజెక్టును నిరుపయోగంగా మార్చారని విమర్శించారు.

### 600 మంది మహిళలకు కుట్టు మిషన్లు

అనంతరం పెద్దపల్లి పట్టణంలోని ఎంబీ గార్డెన్స్‌లో ఇందిరా మహిళా శక్తి పథకం కింద మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లను, కాశ ముస్లిం లబ్ధిదారులకు రాతి కటింగ్ యంత్రాలను పంపిణీ చేశారు. టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ మహమ్మద్ ఒబైదుల్లా కోత్వాల్‌తో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ 600 మంది మైనారిటీ మహిళలకు ఒక్కొక్కటి రూ. 12 వేల విలువైన కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్నామని, వాటి మొత్తం విలువ రూ. 72 లక్షలు అని తెలిపారు. అదేవిధంగా 60 మంది కాశ ముస్లిం లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. 60 వేల సబ్సిడీతో రాతి కటింగ్ యంత్రాలను అందిస్తున్నామని, మొత్తం సబ్సిడీ విలువ రూ. 36 లక్షలు అని వివరించారు. మైనారిటీ కుటుంబాలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. రాఘవాపూర్‌లో మైనారిటీల శ్మశానవాటిక కోసం రెండు ఎకరాల భూమిని కేటాయించడంతో పాటు ప్రహరీ నిర్మాణానికి రూ. 10 లక్షలు కేటాయించామని చెప్పారు. పెద్దపల్లి పట్టణంలో మైనారిటీల శ్మశానవాటిక కోసం 8 గుంటల స్థలాన్ని కేటాయించినట్లు తెలిపారు. షాదీఖానా నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు కూడా కృషి చేస్తామని పేర్కొన్నారు.

### సబ్బితంలో వన మహోత్సవం

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో భాగంగా పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామంలో విజయరమణ రావు మొక్కలు నాటారు. మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. మొక్కల పెంపకం, సంరక్షణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రికార్డు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ, అటవీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులు, లబ్ధిదారులు, మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్

### - మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):**

వెనుకబడిన తరగతుల రిజర్వేషన్‌లు కల్పించిన మహనీయుడు బీపీ మండల్ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కొనియాడారు. బిందేశ్వరి ప్రసాద్ జయంతి సందర్భంగా మంథని పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిందేశ్వరి ప్రసాద్ మండల్ జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్‌గా పనిచేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో విద్యాసంస్థలలో ప్రవేశాలలో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన తన నివేదిక ద్వారా చేసిన నివేదిక 'మండల్ కమిషన్ నివేదిక'గా చరిత్ర సృష్టించిందని వివరించారు. ఆనాడు ఆయన చేసిన పోరాటాల ఫలితంగానే ఈనాడు బీసీల రిజర్వేషన్‌లు పొందుతున్నారని, ఆయనను ప్రతి బీసీ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

## స్మార్ట్ ఫుడ్ సెక్యూరిటీ కార్డుల పంపిణీ

**కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. మోట్లపల్లి. మీర్జంపేట్. తారుపల్లి. జాఫర్ఖాన్పేట.తదితర గ్రామాల్లో. నూతన స్మార్ట్ ఫుడ్ సెక్యూరిటీ కార్డులను ఆయా గ్రామాల సర్పంచులు లబ్ధిదారులకు మంగళవారం రోజున అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు. తుల మనోహర్ రావు. పోషాల శైలజ .గా జన వేణ స్వరూప. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణ సదయ్య జిపిఓ లు. ఎండి అన్వర్. స్వాతి. సెక్రటరీలు మహేందర్ రెడ్డి. ప్రవీణ్. సందీప్.తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి సర్పంచ్ తుల మనోహర్రావు

**కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)**

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని .సర్పంచ్ తుల మనోహర్రావు ప్రజలకు సూచించారు . వన మహోత్సవంలో భాగంగా గ్రామంలో పలుచోట్ల మంగళవారం రోజున. ఆయన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో. సెక్రటరీ మహేందర్ రెడ్డి .ఫీల్డ్ అసిస్టెంట్ బెజ్జాల సంపతి. వివో ఏలు ఉమాదేవి. రాణి. తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్యదర్శి బూర్ల రాజేందర్ జన్మదిన వేడుకలు..

**ముత్తారం ఆగస్టు, 25 (ప్రజా జ్యోతి)**

మండలంలోని ఓడేడు గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి బూర్ల రాజేందర్ జన్మదిన వేడుకలు గ్రామపంచాయతీ సిబ్బంది తోటి మిత్రులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి కేక్ కట్ చేసి, బూర్ల రాజేందర్కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రశాంత్ గౌడ్, వార్డు సభ్యులు నరేడ్ల రమేష్, దాసరి దామోదర్, పూదరి స్వప్న మహేందర్ గ్రామస్తులు మొగిలి శ్రీను దాసరి రవీందర్ ముష్కె సది షేర్ స్వామి ఐత రాజు ఎర్రబెల్లి పాపారావు మురళి సేటు కరోబార్ అక్కపాక ప్రభాకర్ ఫీల్డ్ అసిస్టెంట్ రత్న సురేష్ బూర్ల రాజేందర్ కి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధిలో ఆయన చేస్తున్న సేవలు మరింత కొనసాగాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలుపుతూ కోరారు.



# పేకాట ఆడుతున్న ఏడుగురు అరెస్ట్

- రూ.7,730 నగదు, 8 మొబైల్ ఫోన్లు స్వాధీనం

**కరీంనగర్ క్రైమ్ ,ఆగస్టు 25,(ప్రజాజ్యోతి),**

నగరంలోని శర్మానగర్‌లో ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న ఏడుగురిని టూటౌన్ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా టూటౌన్ సీఐ సృజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని శర్మానగర్‌లో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు ఇంటిపై దాడి చేసి అక్కడ ఉన్న వారిని పట్టుకున్నారు.వారి వద్ద నుంచి రూ.7,730 నగదు, 8 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.అదుపులోకి తీసుకున్న వారిలో శర్మానగర్‌కు చెందిన బండ హరిబాబు,భగత్‌నగర్‌కు చెందిన బొల్లబత్తిని శ్రీనివాస్,కిసాన్‌నగర్‌కు చెందిన గసిగంటి సంపత్,చెల్లోజు అరుణ్‌కుమార్,శర్మానగర్‌కు చెందిన రావుల అనిల్‌కుమార్,ఆర్టీసీ కాలనీకి చెందిన బుసుమల్ల కిషోర్,శర్మానగర్‌కు చెందిన చల్లోజు హరికృష్ణ ఉన్నారు.గేమింగ్ యాక్ట్ నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించిన పోలీసులు ఏడుగురిపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు.నగరంలో చట్టవిరుద్ధంగా గేమింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.అనుమతులు లేని గేమింగ్, బెట్టింగ్ వంటి కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు.



# పేకాట నిర్వహణపై ఉక్కుపాదం..

- కోరుట్ల ఎస్ఐ శ్యామ్ రాజ్
- జూదం స్థావరాలపై దాడులు..
- నిర్వాహకులు,పేకాటరాయుళ్లకు హెచ్చరిక- పేకాట, జూదానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
- చట్టవ్యతిరేక కార్యకలాపాలకు కోరుట్ల పోలీసుల చెక్



**కోరుట్ల, ఆగస్టు 25 ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలో పేకాట, జూదం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. పేకాట స్థావరాల నిర్వహణకు అడ్డుకట్ట వేయడంతో పాటు, పేకాట ఆడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు కోరుట్ల పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. కోరుట్ల ఎస్ఐ శ్యామ్ రాజ్ ఆధ్వర్యంలో పోలీసులు పేకాట స్థావరాలపై నిఘా పెంచి, సమాచారం అందిన వెంటనే దాడులు నిర్వహిస్తున్నారు.ఇటీవల కోరుట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్వహించిన దాడుల్లో పేకాట ఆడుతున్న పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి నగదు, పేకముక్కలు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. దీంతో పేకాట నిర్వహించే నిర్వాహకుల్లో ఆందోళన మొదలైంది.

**- పేకాట స్థావరాలపై ప్రత్యేక నిఘా**

పట్టణం, శివారు ప్రాంతాల్లో రహస్యంగా పేకాట స్థావరాలు నిర్వహిస్తున్న వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. పేకాట నిర్వహించేందుకు స్థలాలను సమకూర్చడం, ఇతరులను ప్రోత్సహించడం, జూదానికి పాల్పడటం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

**- యువతను జూదానికి దూరంగా ఉంచాలి**

పేకాట, జూదం కారణంగా కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు, గొడవలు ఏర్పడటంతో పాటు యువత చెడు మార్గంలోకి వెళ్లే అవకాశం ఉందని పోలీసులు పేర్కొంటున్నారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో జూదానికి అలవాటు పడటం వల్ల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని సూచిస్తున్నారు.

**- సమాచారం ఇస్తే వెంటనే చర్యలు**

కోరుట్ల పట్టణం పరిధిలో ఎక్కడైనా పేకాట లేదా ఇతర జూద కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని అధికారులు ప్రజలను కోరుతున్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతూ, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై వెంటనే చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేస్తున్నారు.



**పేకాటకు చోటు లేదు ఎస్ఐ శ్యామ్ రాజ్**

కోరుట్ల పట్టణంలో పేకాట, జూదం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని ఎస్ఐ శ్యామ్ రాజ్ హెచ్చరించారు. పేకాట నిర్వహించే నిర్వాహకులతో పాటు అందులో పాల్గొనే వారిపైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల ప్రశాంతతకు భంగం కలిగించే కార్యకలాపాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.

# పచ్చదనమే లక్ష్యం.. మొక్కలే ఆయుధం, గ్రామాల్లో ఊపందుకున్న వనమహోత్సవ కార్యక్రమం,

**ఎండపల్లి, ఆగస్ట్ 25, ప్రజా జ్యోతి**

పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ వన మహోత్సవం సందర్భంగా మండలంలో చర్లపల్లి , గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ లు పడిధం లావణ్య మొగిలి మొగిలి అలాగే పడకల్ గ్రామ సర్పంచ్ బెద్దల ప్రవీణ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. తమ గ్రామాన్ని పచ్చదనంతో నింపడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను చేపట్టాలని సర్పంచ్లు పిలుపునిచ్చారు.మొక్కలు నాటి చేతులు దులుపుకోవడం కాకుండా వాటికి నిరంతరం నీరు పోసి సంరక్షించినప్పుడే వన మహోత్సవం అసలు లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెరగాలని వారిని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ గ్రామాల ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ సహాయకులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.





# దశాబ్దాల సమస్యకు పరిష్కారం.. చెరువు బాధితులకు న్యాయం

- ఎమ్మెల్యే చొరవతో ఏడుగురికి రూ.48 లక్షల పరిహారం

**కొడిమ్యాల, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):**

మండలంలోని పోతారం చెరువు నిర్మాణంలో భూములు కోల్పోయిన కోనాపూర్, తిర్మలాపూర్ గ్రామాల ఏడుగురు భూనిర్వాసితులకు ఎట్టకేలకు న్యాయం జరిగింది. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవతో రూ.48 లక్షల పరిహారం అందజేశారు. దశాబ్దకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్య పరిష్కారం కావడంతో బాధితులు హర్షం వ్యక్తం చేశారు.

**ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ..**

ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అన్నారు. భూనిర్వాసితుల సమస్యపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏడుగురికి రూ.48 లక్షల పరిహారం అందించడంలో కూడా చొరవ చూపలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కార్యక్రమంలో గోగురి మహిపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు గోగురి భూషణ్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, నారాయణ గౌడ్, సర్పంచులు గడ్డం జీవన్ రెడ్డి, కడారి మల్లేశం, ఏనుగుల తిరుపతి, అంజయ్య, గంగమ్మ, శ్రీకాంత్, పిట్ల శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, నేరెళ్ల మహేష్, నాయకులు చిలువేరి ప్రసాద్, జమల్పూరి రాజేందర్, దాసరి లక్ష్మణ్, నర్సయ్య, శంకర్, స్వామి, యూత్ కాంగ్రెస్ నాయకులు ముత్యం శంకర్, అజయ్ గౌడ్, కవ్వం మధు, గోల్కొండ రాజు, రమణ రెడ్డి, జలంధర్, నగేష్, మంద శ్రీను, సాయి, రంజిత్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.





# ఎల్లంపల్లి కెనాల్ భూసేకరణపై గ్రామసభలు

**కొడిమ్యాల, ఆగస్టు 25,(ప్రజాజ్యోతి):**

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణం కోసం చేపట్టనున్న భూసేకరణపై కొడిమ్యాల మండలంలోని తిర్మలాపూర్, రాంసాగర్ గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా భూసేకరణ ప్రక్రియపై గ్రామస్థులకు అధికారులు వివరించారు. కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్ గౌడ్, తహసీల్దార్ నరేష్, ఇరిగేషన్ డీఈ రమేష్,ఏఈ రాజేష్ కన్నా, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.





# నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

**- తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన జువ్వాడి నర్సింగరావు**

**కోరుట్ల,ఆగస్ట్ 25 ప్రజాజ్యోతి**

హైదరాబాదులోని ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మర్యాదపూర్వకంగా కలిసి కోరుట్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు ఇందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు జువ్వాడి నర్సింగరావు తెలిపారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి నిధులు మంజూరు చేయాలని కోరగానే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు జువ్వాడి నర్సింగరావు తెలిపారు.





# గణిత విజ్ఞాన మేళాలో విద్యార్థుల విజయదుందుభి

**మెట్టుపల్లి, ఆగస్టు 26, ప్రజా జ్యోతి:**

పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ కాశిబాగ్ విద్యార్థులు విభాగ్ స్థాయి గణిత విజ్ఞాన మేళాలో ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతులు సాధించారు. గణిత శాస్త్రంలో విద్యార్థులు ప్రదర్శించిన సృజనాత్మకత, విషయ పరిజ్ఞానం న్యాయనిర్ణేతలను ఆకట్టుకుంది. అలాగే దొనకొండ పూజ విజ్ఞాన శాస్త్ర విభాగంలో ప్రథమ బహుమతి సాధించింది. విద్యార్థుల విజయంపై ప్రధానాచార్యులు పెండం పూజ హర్షం వ్యక్తం చేస్తూ, ఈ ఘనత విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి నిదర్శనమన్నారు. విజేతలను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.




# క్లాస్సి హెయిర్ సెలూన్ ప్రారంభోత్సవం

**- ఖలీక్ చేతుల మీదుగా ప్రారంభం..**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న జెకె ట్రావెల్స్ అధినేత**

**కోరుట్ల, ఆగస్టు 25 ప్రజాజ్యోతి**



కోరుట్ల పట్టణంలోని బిలాల్‌పురలో నూతనంగా ఏర్పాటు చేసిన క్లాస్సి హెయిర్ సెలూన్ ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెకె ట్రావెల్స్ అధినేత ముఖ్యఅతిథిగా హాజరై, ఖలీక్ చేతుల మీదుగా క్లాస్సి హెయిర్ సెలూన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ఆధునిక సౌకర్యాలతో, నూతన ట్రెండ్‌కు అనుగుణంగా వినియోగదారులకు మెరుగైన హెయిర్ కటింగ్, హెయిర్ స్టైలింగ్ తదితర సేవలను అందించేందుకు క్లాస్సి హెయిర్ సెలూన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువతతో పాటు అన్ని వయసుల వారికి నాణ్యమైన సేవలు అందించడమే తమ లక్ష్యమన్నారు.ప్రారంభోత్సవానికి వచ్చిన అతిథులు సెలూన్ నిర్వాహకులను అభినందిస్తూ, వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్థానికులు తదితరులు పాల్గొని నూతన సెలూన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

**బీర్‌పూర్, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):**

స్థానిక రైతు వేదికలో వ్యవసాయ అధికారి నీల తిరుపతి ఆధ్వర్యంలో, 'ఆత్మ' సంస్థ సౌజన్యంతో రైతులకు ప్రకృతి వ్యవసాయం మరియు సమగ్ర సస్యరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం, ప్రజల ఆరోగ్యం మెరుగుపడి ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. రైతులు సిఫారసు మేరకే ఎరువులు వాడాలని, మితిమీరిన వాడకంతో నేలను పాడుచేయవద్దని కోరారు. పంటల్లో తెగుళ్ల నివారణకు వేప నూనె, ట్రైకోడెర్మా విరిడి, సూడోమోనాస్ వంటి జీవ నియంత్రణ పద్ధతులను వాడాలని, అత్యవసరమైతేనే తక్కువ సాంద్రత గల పురుగుమందులు పిచికారీ చేయాలని సూచించారు. అనంతరం ఎఫ్.ఎఫ్.ఎస్ బుకింగ్ యాప్, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏవో శ్రీనివాస్, ఏఈఓ శిరీష, స్థానిక ప్రజాప్రతినిధులు రాములు, హరీష్, రాజగోపాల్ రావు మరియు రైతులు పాల్గొన్నారు.



# గొల్లపల్లి మండలంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన :మంత్రి అడ్లూరి

**గొల్లపెల్లి ఆగష్టు 25 ప్రజాజ్యోతి**

గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు పేద మధ్యతరగతి కుటుంబాలకు రేషన్ కార్డు ఎంతో కీలకమని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా రేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకులు సకాలంలో అందేలా రేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు గొల్లపల్లి మండలంలో 34 రేషన్ షాపుల పరిధిలో సుమారు 17 వేల రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ చేపట్టినట్లు మంత్రి పేర్కొన్నారు స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు మరింత సులభంగా అందనున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులు వివిధ గ్రామాల సర్పంచ్ లు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# పదోన్నతి అనంతరం తొలిసారిగా జిల్లా ఎస్పీని కలిసిన రషీద్

## - ఇంటెలిజెన్స్ విభాగంలో ఏఎస్ఐగా పదోన్నతి..

## - ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేత

**కోరుట్ల, ఆగస్టు 25 ప్రజాజ్యోతి**

ఇంటెలిజెన్స్ విభాగంలో ఏఎస్ఐగా పదోన్నతి పొందిన రషీద్, పదోన్నతి అనంతరం తొలిసారిగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి తన పదోన్నతి విషయాన్ని తెలియజేశారు.పదోన్నతి పొందిన రషీద్‌ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇంటెలిజెన్స్ విభాగంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో తనవంతు కృషి చేయాలని సూచించారు.పదోన్నతితో తనపై మరింత బాధ్యత పెరిగిందని రషీద్ తెలిపారు. ఉన్నతాధికారుల సూచనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా విధులను అంకితభావంతో నిర్వహిస్తూ పోలీస్ శాఖకు మరింత సేవలందిస్తానని పేర్కొన్నారు.




# నిజామాబాద్ గడ్డపై ప్రజల గొంతుకగా పాంచజన్య సంకల్ప సభ

## - పాంచజన్య సంకల్ప సభను విజయవంతం చేయండి

## - ఉచిత విద్య, ఉచిత వైద్యం, యువతకు అవకాశాలు, రైతు సంక్షేమం, సామాజిక న్యాయమే లక్ష్యాలు

**కోరుట్ల, ఆగస్టు 25 ప్రజాజ్యోతి**



నిజామాబాద్ గడ్డపై ప్రజల గొంతుకను వినిపించేలా తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నిర్వహించనున్న పాంచజన్య సంకల్ప సభను విజయవంతం చేయాలని తెలంగాణ రక్షణ సేన కోరుట్ల నియోజకవర్గ సీనియర్ నాయకుడు అజర్ భాయ్ పిలుపునిచ్చారు. ఆగస్టు 31న మధ్యాహ్నం 3 గంటల నుంచి నిజామాబాద్ కలెక్టరేట్ గ్రౌండ్‌లో ఈ సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

**- ఐదు ప్రధాన లక్ష్యాలతో పాంచజన్య సంకల్ప సభ**

ఉచిత విద్య, ఉచిత వైద్యం, యువతకు మెరుగైన అవకాశాలు, రైతు సంక్షేమం, సామాజిక న్యాయం అనే ఐదు ప్రధాన లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తెలంగాణ రక్షణ సేన పాంచజన్య సంకల్ప సభను నిర్వహిస్తోందని అజర్ భాయ్ పేర్కొన్నారు. సామాన్య ప్రజల సమస్యలు, యువత భవిష్యత్తు, రైతుల సంక్షేమం, విద్యావైద్య రంగాల్లో ప్రజలకు మెరుగైన అవకాశాల కల్పన వంటి అంశాలపై సభలో ప్రధానంగా చర్చించనున్నట్లు తెలిపారు.

**- కల్వకుంట్ల కవితకు ఘన స్వాగతం పలుకుదాం**

పార్టీ ఆవిర్భావం అనంతరం తొలిసారిగా నిజామాబాద్ జిల్లాకు వస్తున్న తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవితకు ఘన స్వాగతం పలకాలని అజర్ భాయ్ పిలుపునిచ్చారు. నిజామాబాద్ గడ్డపై జరిగే ఈ సభను చారిత్రాత్మకంగా నిలిచేలా పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

**- సామాజిక న్యాయం సర్వోదయ తెలంగాణే లక్ష్యం**

"పాంచజన్య సంకల్పం అంటే కేవలం ఒక సభ కాదు.. ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం. సామాజిక న్యాయం, సర్వోదయ తెలంగాణ సాధన కోసం ప్రజలను భాగస్వాములను చేయడమే మా లక్ష్యం" అని అజర్ భాయ్ అన్నారు.ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించడం, పేదలకు విద్యవైద్యం అందుబాటులోకి తీసుకురావడం, యువతకు ఉపాధి అవకాశాలు పెంచడం, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం తమ పార్టీ ప్రధాన లక్ష్యాలని ఆయన వివరించారు.

**- పెద్ద సంఖ్యలో తరలిరావాలి**

కోరుట్ల నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో నిజామాబాద్‌కు తరలివచ్చి పాంచజన్య సంకల్ప సభను విజయవంతం చేయాలని అజర్ భాయ్ కోరారు. ప్రజా సమస్యలపై గళం విప్పేందుకు, సామాజిక న్యాయం కోసం జరిగే ఈ సభలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఆగస్టు 31న నిజామాబాద్ కలెక్టరేట్ గ్రౌండ్‌లో జరిగే పాంచజన్య సంకల్ప సభకు ప్రతి ఒక్కరూ తరలిరండి. పాంచజన్య సంకల్పాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి.. సామాజిక న్యాయం, సర్వోదయ తెలంగాణ సాధనలో భాగస్వాములవుదాం అని అజర్ భాయ్ అన్నారు.